www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | ఆదివారం, సెప్టెంబర్13,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:196 | పేజీలు: 8 | వెల: రూ.5/-

## ఆటోను ఢీకొట్టిన లారీ.. ముగ్గురి దుర్మరణం

**ఆటోను ఎదురుగా వచ్చి ఢీకొట్టిన లారీ**
**మృతులు బాడంగి మండలం వాసులుగా గుర్తింపు**

విజయనగరం జిల్లాలో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. దత్తిరాజేరు మండలం షికారుగంటి జంక్షన్ వద్ద ఆటోను లారీ ఢీకొన్న ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. పోలీసుల కథనం ప్రకారం.. ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను ఎదురుగా వస్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. ప్రమాద ధాటికి ఆటో పూర్తిగా నుజ్జునుజ్జయింది. మృతులను బాడంగి మండలం గజరాయనివలస గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## మండపాలకు ఉచిత విద్యుత్

### గణేష్ ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు



- ప్రశాంత వాతావరణమే లక్ష్యం
- నిమజ్జనానికి ప్రత్యేక చర్యలు
- కంట్రోల్ రూంతో నిఘా.. అధికారుల నిరంతర పర్యవేక్షణ
- సీఎం రేవంత్‌రెడ్డి.. గణేష్ ఉత్సవాలపై సమీక్ష

**హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు చేపట్టిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఉత్సవాల నిర్వహణ, బందోబస్తు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత అధికారులతో శనివారం శాసనమండలి కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాప్రతినిధులు, నిర్వాహకులతో నేరుగా సమీక్షించే సంప్రదాయాన్ని పునరుద్ధరించామని, స్వయంగా సమస్యలు తెలుసుకునేందుకే సమీక్ష సమావేశం ఏర్పాటు చేశామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో గణేశ్ మండపాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని సీఎం తెలిపారు. నిర్వాహకులు సంబంధిత అధికారుల వద్ద ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.మండపాల ఏర్పాటు సమాచారాన్ని స్థానిక కమిషనరేట్లకు అందించాలని, దీనివల్ల పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, ఎలాంటి పరిణామాలు ఎదురైనా తక్షణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు కల్పించినట్లే..

## బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ



- సభ్యుల సస్పెన్షన్‌పై సెటైర్లు
- అధికారపక్షాన్ని అనుకరిస్తూ నేతల పాత్రలు
- సీఎంగా తలసాని, స్పీకర్‌గా మాణిక్‌రావు
- సబ్జెక్ట్ తప్ప ఏమైనా మాట్లాడండి' అంటూ తలసాని పంచ్‌లు




## న్యూఢిల్లీ డిక్లరేషన్..




### ఐరాస నుంచి గాజా వరకు.. బ్రిక్స్ కీలక తీర్మానాలు

- ఏకపక్ష ఆంక్షలు, సుంకాలు, రక్షణాత్మక వాణిజ్య విధానాలకు వ్యతిరేకత
- గాజాలో కాల్పుల విరమణ, మానవతా సాయం కొనసాగాలని డిమాండ్
- జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానం
- ఉగ్ర నిధులు, సైబర్ నేరాలు, మానవ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో సహకారానికి పిలుపు
- ఆంక్షలు, వాణిజ్య అడ్డంకులపై ఆగ్రహం

**న్యూఢిల్లీ,సామాన్యుడి అస్త్రం**

న్యూఢిల్లీ వేదికగా జరుగుతున్న 18వ బ్రిక్స్ సదస్సులో సభ్య దేశాలు కీలక నిర్ణయాలు తీసుకున్నాయి. ప్రపంచ వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాధాన్యం కల్పించాలని న్యూఢిల్లీ డిక్లరేషన్‌లో పిలుపునిచ్చాయి. ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలకు అంతర్జాతీయ సంస్థల్లో ఎక్కువ ప్రాతినిధ్యం ఉండాలని స్పష్టం చేశాయి. ప్రపంచ వ్యవస్థ మరింత ప్రజాస్వామ్యబద్ధంగా, బహుళ ధ్రువంగా మారాలని బ్రిక్స్ నేతలు ఆకాంక్షించారు.

**ఐరాసలో సంస్కరణలకు మద్దతు**

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సంస్కరణలకు బ్రిక్స్ మరోసారి మద్దతు తెలిపింది. భారత్, బ్రెజిల్‌కు ఐరాసలో, ముఖ్యంగా భద్రతామండలిలో, మరింత కీలక పాత్ర కల్పించాలన్న ఆకాంక్షలకు చైనా, రష్యా మద్దతు తెలిపిన విషయాన్ని ప్రకటనలో స్వాగతించారు. ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్ సహా బ్రెట్టన్ వుడ్స్ సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ఓటింగ్ హక్కు, నిర్ణయాధికారం పెరగాలని కోరారు. ఐరాసలో ఉన్నత పదవుల్లో మహిళల ప్రాతినిధ్యం కూడా పెరగాలని పేర్కొన్నారు.

**ఆంక్షలు, వాణిజ్య అడ్డంకులపై ఆగ్రహం**

ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు, ఇతర దేశాలపై విధించే ద్వితీయ ఆంక్షలను బ్రిక్స్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇవి అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమని, ఆహార భద్రత, ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని పేర్కొంది. ఏకపక్ష సుంకాలు, పన్నేతర ఆంక్షలు, రక్షణాత్మక వాణిజ్య విధానాలు ప్రపంచ వాణిజ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచ వాణిజ్య సంస్థలో వివాద పరిష్కార వ్యవస్థను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని కోరింది. డబ్ల్యూటీవో అప్పీలేట్ బాడీలో కొత్త సభ్యుల నియామకానికి మద్దతు తెలిపింది.

**గాజాపై స్పష్టమైన వైఖరి**

అంతర్జాతీయ వివాదాలకు యుద్ధం కాకుండా చర్చలు, దౌత్యం, మధ్యవర్తిత్వమే పరిష్కార మార్గాలని బ్రిక్స్ పేర్కొంది. గాజాలో కాల్పుల విరమణ కొనసాగాలని, మానవతా సాయం ఎలాంటి అడ్డంకులు లేకుండా అందాలని కోరింది. పాలస్తీనియన్లను బలవంతంగా తరలించడాన్ని ఆపాలని, పౌరులు, పౌర మౌలిక వసతులకు రక్షణ కల్పించాలని స్పష్టం చేసింది. 1967 సరిహద్దుల ఆధారంగా రెండు దేశాల పరిష్కారానికి మద్దతు తెలిపింది. తూర్పు జెరూసలేం పాలస్తీనా రాజధానిగా ఉండాలని పేర్కొంది. ఐరాసలో పాలస్తీనాకు పూర్తిస్థాయి సభ్యత్వానికి మద్దతు ఇచ్చింది. లెబనాన్‌లో కాల్పుల విరమణను స్వాగతిస్తూ ఐరాస తీర్మానం 1701 అమలు చేయాలని కోరింది.

**సూడాన్, సిరియాపైనా కీలక పిలుపు**

సూడాన్‌లో తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ జరగాలని బ్రిక్స్ కోరింది. ప్రజలకు మానవతా సాయం అందించేందుకు అడ్డంకులు తొలగించాలని పేర్కొంది. సమస్యకు ఆఫ్రికా దేశాలే పరిష్కారం చూపాలన్న విధానాన్ని సమర్థించింది. సిరియాలో ఆ దేశ ప్రజల ఆధ్వర్యంలో, ఐరాస సహకారంతో రాజకీయ ప్రక్రియ కొనసాగాలని తెలిపింది. ఆక్రమణ దళాలు అక్కడి నుంచి వెళ్లిపోవాలని పిలుపునిచ్చింది.ఉగ్రవాదానికి ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని బ్రిక్స్ స్పష్టం చేసింది. అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఖండించింది.

## 22పైతప్పు ఒప్పుకున్నారు



- నిషేధిత జాబితా నుంచి భూములను ఎప్పటిలోగా తొలగిస్తారు?
- మంత్రి పొంగులేటివన్నీ అబద్ధాలే
- మా మామకు భూమి ఇచ్చింది కాంగ్రెస్.. ఎన్‌వోసీ కూడా కాంగ్రెస్ హయాంలోనే


## పరిశుభ్రతే నాగరికతకు చిరునామా



- ప్రతి అర కిలోమీటరుకు వ్యర్థాల సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- కోర్ అర్బన్ రీజియన్ బిల్లుపై ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

## ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ధ్యేయం

### అమరావతి.. భవిష్యత్ టెక్నాలజీ హబ్



- అమరావతి క్వాంటం బయో వ్యాలీకి జాతీయ గుర్తింపునివ్వాలని కేంద్రాన్ని కోరిన సీఎం
- జనవరి 1 నుంచి రాష్ట్రంలో ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ ప్రకటన
- రూ.249 కోట్లతో క్రిటికల్ కేర్ బ్లాకులు, పబ్లిక్ హెల్త్ ల్యాబ్‌లు ప్రారంభం

**అమరావతి, సామాన్యుడి అస్త్రం**

వైద్యారోగ్య రంగంలో ఆధునిక సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో జనవరి 1వ తేదీ నుంచి ప్రజల ఆరోగ్య రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేస్తున్నామని, ఇది వైద్య రంగంలో ఒక గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని ప్రకటించారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం బయో వ్యాలీని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి, తగిన సహకారం అందించాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. డబుల్ ఇంజన్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో వైద్యారోగ్య రంగం కొత్త పుంతలు తొక్కుతోందని అన్నారు.శనివారం విజయవాడలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీని వారు సందర్శించి ప్రారంభించారు.

## వైసీపీలో కీలక మార్పులు...



- వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్తల పదవుల్లో మార్పులు
- వైవీ సుబ్బారెడ్డి, అయోధ్య రామిరెడ్డిలకు కీలక బాధ్యతలు
- రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా బీరక సురేంద్రబాబు
- డీఎస్సీ అభ్యర్థులకు మద్దతుగా పోరాట కమిటీ ఏర్పాటు
- న్యాయ పోరాటం కోసం ప్రత్యేకంగా లీగల్ సెల్ నియామకం


## తెలంగాణలో దంచికొడుతున్న వానలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్



- తెలంగాణపై అల్పపీడన ప్రభావం.. రెండ్రోజులు వర్షాలే
- ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ
- గత 24 గంటల్లో పలుచోట్ల రికార్డుస్థాయి వర్షపాతం నమోదు
- ప్రాజెక్టులకు పెరుగుతున్న వరద నీరు.. అప్రమత్తమైన అధికారులు

## 25,000 క్యాబ్ డ్రైవర్ల సమ్మె



- శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిలిచిపోయిన క్యాబ్ సేవలు
- సమ్మె బాట పట్టిన సుమారు 25,000 మంది డ్రైవర్లు

# 25,000 క్యాబ్ డ్రైవర్ల సమ్మె..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (ఆర్‌జీఐఏ)లో క్యాబ్ సేవలు పూర్తిగా స్తంభించిపోయాయి. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్స్ యూనియన్ (టీజీపీడబ్ల్యూయూ) ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం నుంచి దాదాపు 25,000 మంది క్యాబ్ డ్రైవర్లు సమ్మె చేపట్టారు. ఓలా, ఉబెర్, రాపిడో వంటి ప్లాట్‌ఫామ్‌ల ద్వారా ఎయిర్‌పోర్ట్ ట్రిప్పులను డ్రైవర్లు పూర్తిగా బహిష్కరించారు.ప్రభుత్వం 2022 డిసెంబర్ 9న జారీ చేసిన జీవో 46ను తక్షణమే అమలు చేయాలన్నది డ్రైవర్ల ప్రధాన డిమాండ్. ఈ జీవో ప్రకారం, ఎయిర్‌పోర్ట్ ప్రీపెయిడ్ సర్వీసులకు కిలోమీటరుకు రూ. 21 చొప్పున ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అయితే, ప్రస్తుతం తమకు కిలోమీటరుకు కేవలం రూ. 12 నుంచి రూ. 15 మాత్రమే అందుతున్నాయని యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ ఆరోపించారు.ఈ అంశంపై ఆగస్టు 31న కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు, కంపెనీల యాజమాన్యాలతో కీలక సమావేశం జరిగింది. జీవో నిబంధనల ప్రకారం ఛార్జీలు చెల్లించాలని అధికారులు ఆదేశించినప్పటికీ, సదరు కంపెనీలు వాటిని బేఖాతరు చేశాయని యూనియన్ ఆవేదన వ్యక్తం చేసింది.”మేము ఎలాంటి ప్రత్యేక సౌకర్యాలు కోరడం లేదు. మాకు దక్కాల్సిన చట్టబద్ధమైన ఛార్జీలతో పాటు వృత్తిపరమైన గౌరవం, సమానత్వం కావాలి” అని అన్నారు. ఈ సమస్యలపై సమగ్రంగా చర్చించి, లిఖితపూర్వక హామీ ఇచ్చేందుకు ప్రభుత్వం వెంటనే సంబంధిత భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేయాలని యూనియన్ విజ్ఞప్తి చేసింది.

# తెలంగాణలో దంచికొడుతున్న వానలు

మొదటి పేజీ తరువాయి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రెండ్రోజులు పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.వాతావరణ శాఖ అంచనా ప్రకారం.. ఆదివారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం కూడా ఆదిలాబాద్, ఆసిఫాబాద్‌తో పాటు నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు పడతాయని తెలిపింది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని పేర్కొంది.గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో అత్యధికంగా 9.35 సెం.మీ., ఖమ్మం జిల్లా కారేపల్లిలో 6.5 సెం.మీ. వర్షం కురిసింది. మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో ఏకంగా 13.55 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంస్థ (టీజీడీపీఎస్) గణాంకాలు వెల్లడించాయి.ఈ వర్షాల కారణంగా ఉత్తర తెలంగాణలోని ప్రాజెక్టులకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఆసిఫాబాద్ జిల్లాలోని వట్టివాగు, కుమరం భీం ప్రాజెక్టుల్లోకి 2,172 క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 1,378 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో రైతులు, లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఇక హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతమై, తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# పరిశుభ్రతే నాగరికతకు చిరునామా

మొదటి పేజీ తరువాయి

పరిశుభ్రతే నగర నాగరికతకు తొలి చిరునామా అని, పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ()కు పటిష్ట వ్యవస్థను ఏర్పా టు చేయడంతోపాటు ప్రతి అరకిలోమీటరుకు వ్యర్థాల సేకరణ కేంద్రాలు నెలకొల్పా లని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీ రెడ్డి() సూచించారు. కొత్తగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్సులు, వాణిజ్య భవనాల్లో మహిళల కోసం ప్రత్యేక మరుగుదొడ్లను తప్పనిసరి చే యాలని కోరారు. నగర పర్యటనలను అన్వేషించండిశనివారం అసెంబ్లీలో ‘కోర్ అర్బన్ రీజియన్ (ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్) బిల్లు-- 2026’పై జరిగిన చర్చలో ఆమె మాట్లాడారు. ఘన వ్యర్థాల సేకరణ, తరలిం పు, నిర్మూలనకు స్పష్టమైన ప్రణాళికను రూ పొందించాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి ఘన, జీవ వ్యర్థాలు వెలువడుతున్నాయని, నిర్మాణ పనుల ద్వారా శిథిల వ్యర్థా లు, ఆసుపత్రుల నుంచి జీవవైద్య వ్యర్థాలు, హోటళ్లు, వీధి ఆహార కేంద్రాల నుంచి ఆహా ర వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నాయని వివరించారు.వాటి స్వభావానికి అనుగుణంగా సేక రించి, శాస్త్రీయ పద్ధతిలో తరలించి, సురక్షితంగా నిర్మూలించే వ్యవస్థను ఏర్పాటు చే యాల్సిన అవసరం ఉందన్నారు. ‘మనిషి ఉన్న ప్రతి చోటా ప్రతిరోజూ వ్యర్థం ఉత్పత్తి అవుతుంది. అందువల్ల వ్యర్థాల నిర్వహణ అప్పుడప్పుడు చేపట్టే కార్యక్రమంగా కాకుం డా ప్రతిరోజూ నిరంతరాయంగా కొనసాగే వ్యవస్థగా ఉండాలి’ అని ఆమె పేర్కొన్నారు. పట్టణ ప్రణాళికలో మహిళల అవసరాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, అవి వారి ఆరోగ్యం, గౌరవానికి సంబంధించిన అంశం గా గుర్తించాలని సూచించారు.ఇప్పటికే అభివద్ధి చెందిన పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆచరణాత్మక పరిష్కారాలు రూపొందించాలని సూచించారు. కొ త్తగా ఈ వ్యవస్థ పరిధిలోకి వచ్చిన 24 గ్రా మాల్లో భవిష్యత్తు అవసరాలను దష్టిలో పెట్టుకొని ప్రణాళికాబద్ధమైన అభివద్ధికి పు నాది వేయాలన్నారు. అభివద్ధి చెందని ప్రాం తాలకు సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపొందించడంతోపాటు ఇప్పటికే అభివద్ధి చెందిన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలకు ఆర్కిటెక్టు లు, పట్టణ ప్రణాళికా నిపుణుల సహకారంతో పరిష్కారాలు కనుగొనాలని కోరారు.



# న్యూఢిల్లీ డిక్లరేషన్..

మొదటి పేజీ తరువాయి

**ఉగ్రవాదంపై కఠిన నిర్ణయం**

ఉగ్రవాదానికి ఎలాంటి మినహాయింపులు ఉండకూడదని బ్రిక్స్ స్పష్టం చేసింది. అన్ని రూపాల్లో ఉగ్రవాదాన్ని ఖండించింది. 2025 ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్‌గావ్‌లో జరిగిన ఉగ్రదాడిని ప్రత్యేకంగా ప్రస్తావించింది. ఆ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఖండించింది. ఐరాసలో సమగ్ర అంతర్జాతీయ ఉగ్రవాద వ్యతిరేక ఒప్పందాన్ని త్వరగా ఆమోదించాలని కోరింది.ఉగ్రవాదానికి నిధులు, మానవ అక్రమ రవాణా, ఆయుధాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు దేశాల మధ్య సహకారం పెరగాలని సూచించింది. డ్రగ్స్ ద్వారా జరిగే మనీలాండరింగ్, సైబర్ నేరాలు, అక్రమ వర్చువల్ ఆస్తుల లావాదేవీలపైనా దృష్టి పెట్టాలని పేర్కొంది. అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాల నెట్‌వర్క్‌లను ఎదుర్కొనేందుకు సమన్వయం పెంచాలని తెలిపింది. ఆస్తుల రికవరీ, పరారీలో ఉన్న నిందితుల గుర్తింపు, సరిహద్దులు దాటి జరిగే అవినీతిని అడ్డుకునే కొత్త సహకార విధానాలను కూడా బ్రిక్స్ స్వాగతించింది.ఈ లక్ష్య సాధన కోసం బ్రిక్స్ సంస్కరణల రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని మోదీ ప్రతిపాదించారు. ప్రాతినిధ్యం, ప్రతిస్పందన, నియమ-నిర్మాణం అనే మూడు స్తంభాలపై ఈ రోడ్‌మ్యాప్ దృష్టి సారించాలని సూచించారు. ప్రాతినిధ్యం గురించి వివరిస్తూ, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్‌ఎస్‌సీ)లో సంస్కరణలను ఇకపై వాయిదా వేయరాదని, స్పష్టమైన కాలపరిమితితో కూడిన లక్ష్యాలతో చర్చలు జరగాలని ఆయన నొక్కిచెప్పారు. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో ఓటింగ్ హక్కులు, నాయకత్వ పాత్రలు, విధాన ప్రాధాన్యతలను కూడా ప్రస్తుత ఆర్థిక వాస్తవాలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు.గత 20 ఏళ్లలో బ్రిక్స్ కూటమి ఒక ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుందని ప్రధాని మోదీ అన్నారు. సభ్య దేశాలు ఒకరి అభిప్రాయాలను మరొకరు గౌరవించుకుంటూ, ఏకాభిప్రాయంతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. “మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు వెళ్లే విధానంతోనే పనిచేస్తాం” అని ఆయన స్పష్టం చేశారు. భారత్ అధ్యక్షతన స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. ఈ అజెండాను సామాన్య ప్రజలతో అనుసంధానం చేసేందుకు దేశవ్యాప్తంగా దాదాపు 30 నగరాల్లో 350కి పైగా సమావేశాలు నిర్వహించినట్లు ఆయన వివరించారు.

# 22పై తప్పు ఒప్పుకున్నరు

మొదటి పేజీ తరువాయి

22(ఏ) నిషేధిత భూముల జాబితా()లో ప్రజల భూములను చేర్చిన విషయంపై ప్రభుత్వం తప్పు ఒప్పుకుందని, వాటిని జాబితా నుంచి ఎప్పటిలోగా తొలగిస్తారో స్పష్టం చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావుడిమాండ్ చేశారు. భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ఇంటి మాదిరిగానే.. సామాన్య ప్రజల ఆస్తులను కూడా నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయంటూ మంత్రి పొంగులేటి తప్పించుకు నే ప్రయత్నం చేస్తున్నారని, అదే నిజమైతే ఇప్పుడు రిజిస్ట్రేషన్లు() ఎందుకు నిలిచిపోయాయి? ప్రజలు ఎందుకు రోడ్లపైకి వచ్చారని హరీశ్‌రావు ప్రశ్నించారు. అసెంబ్లీలో మంత్రి పొంగులేటి అవాస్తవాలను పారించారని విమర్శించారు. రైతు ఆత్మహత్య చేసుకున్న ప్రాంతాన్ని తప్పుగా పేర్కొన్నారని వివరించారు. నాదర్గుల్, ఖాజాగూడ భూములు, ఫీనిక్స్ కంపెనీ ఒప్పందం, వట్టినాగులపల్లిలో వృద్ధ దంపతులపై దాడి వంటి అంశాలపై ప్రభుత్వం సమాధానం చెప్పలేదని ఆరోపించారు.భూ భారతి లోపాలపైనా హరీశ్‌రావు మండిపడ్డారు. చలాన్ చెల్లించకుండానే రిజిస్ట్రేషన్లు( జరిగిన అంశంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ హయాంలో 11 లక్షల మంది రైతులకు సాదాబైనామాల కింద పట్టాలు ఇచ్చామని, ఆరు లక్షల ఎకరాలకు గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చామని తెలిపారు.జీవో 76, జీవో 58, 59, జీవో 118 ద్వారా వివి ధ వర్గాలకు భూ హక్కులు కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో డబ్బులు వసూలు చేస్తుందని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ(గూంంవఏఎశ్రీఎ)లో ఉంటే ప్రభుత్వ అవినీతి, అక్రమాలు) బయటపడతాయనే భయంతోనే తమను సస్పెండ్ చేశారని అన్నారు.

# మండపాలకు ఉచిత విద్యుత్

మొదటి పేజీ తరువాయి

మండపాల ఏర్పాటు సమాచారాన్ని స్థానిక కమిషనరేట్లకు అందించాలని, దీనివల్ల పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, ఎలాంటి పరిణామాలు ఎదురైనా తక్షణ చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని స్పష్టం చేశారు. అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు కల్పించినట్లే.. గణేశ్ నిమజ్జనాలకు కూడా నిర్మాణ దశలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నిమజ్జనం కోసం చెరువుల చుట్టూ క్రేన్ల ఏర్పాటుకు వీలుగా చర్యలు ఉండాలన్నారు. ఉత్సవాలు పూర్తయ్యే వరకు మున్సిపల్, పోలీస్ శాఖల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పర్యవేక్షణ, సమన్వయానికి ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు.హైదరాబాద్ నగరం ప్రశాంతంగా ఉంటేనే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా అధికారులు, మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, శ్రీ గణేష్, కమిషనర్లు, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ మాక్ అసెంబ్లీ

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ భవన్ శనివారం కాసేపు అసెంబ్లీ(ని తలపించింది. సీఎం కుర్చీలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, స్పీక ర్ స్థానంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మంత్రుల పాత్రలో పల్లా రాజేశ్వర్‌రెడ్డి(, గంగుల కమలాకర్( కనిపించడంతో ఆసక్తికర వాతావరణం నెలకొంది. అసెంబ్లీ సమావేశాల్లో తమ ఎమ్మెల్యేల సస్పెన్షన్, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్‌ఎస్ ‘మాక్ అసెంబ్లీ నిర్వహించింది. అధికార పక్షాన్ని అనుకరి స్తూ ప్రభుత్వ విధానాలపై నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించి నవ్వులు పూయించారు.అసెంబ్లీలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపిస్తూ.. ప్రజా సమస్యలపై చర్చించేం దుకు తెలంగాణ భవన్ వేదికగా ప్రత్యామ్నాయ సభ నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ పాత్రను ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి పొంగులేటి పాత్రలో మాజీ మంత్రి గంగుల కమలాకర్ రక్తికట్టించారు. సభ ప్రారంభంలో కేటీఆర్, హరీశ్‌రావు()తో పాటు ఇతర బీఆర్‌ఎస్ సభ్యులు ప్రజా సమస్యలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

**ఇరిగేషన్‌పై తొలి చర్చను ప్రారంభించిన జగదీశ్‌రెడ్డి..**

మాక్ అసెంబ్లీలో ఇరిగేషన్ అంశంపై తొలి చర్చను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు సాగు, తాగునీటి విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పోతిరెడ్డిపాడు, శ్రీశైలం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు నీటిని తరలించారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి తొమ్మిది జిల్లాలకు నీరు అందిందని, మహబూబ్‌నగర్ మినహా రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు సాగునీరు చేరిందని పేర్కొన్నారు.కేసీఆర్ పాలనలో తెలంగాణలో రెండు కోట్ల ఎకరాలను సాగులోకి తీసుకువచ్చామని, మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించామని, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించామని తెలిపారు. కాళేశ్వరం జలాలతో సూర్యాపేట జిల్లా సస్యశ్యామలంగా మారిందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యను కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించిందని తెలిపారు.

# వైసీపీలో కీలక మార్పులు

మొదటి పేజీ తరువాయి

వైసీపీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పలువురు నేతలకు కొత్త బాధ్యతలు అప్పగిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ప్రధానంగా ప్రాంతీయ సమన్వయకర్తల (రీజనల్ కోఆర్డినేటర్ల) నియామకాల్లో ఈ మార్పులు జరిగాయి.తాజా మార్పుల ప్రకారం.. ఎంపీ వై.వి. సుబ్బారెడ్డిని ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ సమన్వయకర్తగా నియమించారు. గతంలో ఆయన కృష్ణా, గుంటూరు జిల్లాల బాధ్యతలను పర్యవేక్షించేవారు. మరో ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డికి ఉమ్మడి కృష్ణా, ఉమ్మడి ప్రకాశం జిల్లాల సమన్వయ బాధ్యతలను అప్పగించారు. ఇక మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావును ఉమ్మడి నెల్లూరు జిల్లా బాధ్యతలకు పరిమితం చేశారు.ఇదే క్రమంలో బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గానికి చెందిన బీరక సురేంద్రబాబును రాష్ట్ర చేనేత విభాగం అధ్యక్షుడిగా నియమించారు. వీటితో పాటు డీఎస్సీ-2025లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న అభ్యర్థులకు అండగా నిలిచేందుకు ఒక పోరాట కమిటీని, న్యాయపోరాటం కోసం లీగల్ సెల్‌ను కూడా జగన్ ఏర్పాటు చేశారు.

# ఆరోగ్యకర సమాజ నిర్మాణమే ధ్యేయం

మొదటి పేజీ తరువాయి


శనివారం విజయవాడలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు వైద్యారోగ్య శాఖకు చెందిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తొలుత విజయవాడ పాత ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరీని వారు సందర్శించి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో జరిగిన సభలో రాష్ట్రవ్యాప్తంగా రూ.249 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 10 క్రిటికల్ కేర్ బ్లాకులు, 12 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ల్యాబొరేటరీలను వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అదనంగా 500 క్రిటికల్ కేర్ బెడ్లు అందుబాటులోకి వచ్చాయి. వీటితో పాటు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అల్ట్రాసౌండ్, కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలు కూడా ప్రజలకు చేరువ కానున్నాయి.

# మాదాపూర్ ఫ్రీ లెఫ్ట్‌లో బైక్‌ను ఢీకొట్టిన కారు.. భార్యాభర్తలకు తీవ్ర గాయాలు

- అతివేగం, నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని బాధితుడి ఫిర్యాదు
- భార్యాభర్తలకు రక్తగాయాలు.. బైక్, మొబైల్ ధ్వంసం
- సెప్టెంబర్ 9న కేసు నమోదు.. కొనసాగుతున్న పోలీసుల దర్యాప్తు







**సామాన్యుడి అస్త్రం / మాదాపూర్:**

మాదాపూర్‌లోని గోదావరి కట్స్ ఫ్రీ లెఫ్ట్ వద్ద అతివేగంగా వచ్చిన కారు ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టడంతో భార్యాభర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనపై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.బాధితుడు బొమ్మిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పోలీసులకు అందించిన ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబర్ 7న మధ్యాహ్నం సుమారు 12.20 గంటలకు ఆయన తన భార్య వసుంధరతో కలిసి రాయదుర్గం నుంచి మాదాపూర్ వైపు రాయల్ ఎన్‌ఫీల్డ్--350 బైక్‌పై వెళు తున్నారు. మాదాపూర్‌లోని గోదావరి కట్స్ ఫ్రీ లెఫ్ట్ వద్దకు చేరుకోగానే వెనుక నుంచి వచ్చిన టాటా ఇండిగో కారు డ్రైవర్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపి బైక్‌ను ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.కారు బలంగా ఢీకొట్టడంతో రాజశేఖర్‌రెడ్డి, ఆయన భార్య వసుంధర బైక్‌పై నుంచి రోడ్డుపై పడిపోయారు. ఈ ప్రమాదంలో రాజశేఖర్‌రెడ్డి ఎడమ భుజం, మోచేయి, కాలికి తీవ్ర రక్తగాయాలు కాగా, వసుంధరకు కుడి చెవి సమీపంలో, ఎడమ కాలికి గాయాలయ్యాయి. ప్రమాదంలో వారి బైక్, మొబైల్ ఫోన్‌తోపాటు ముందున్న మరో కారు కూడా దెబ్బతిన్నట్లు ఫిర్యాదులో తెలిపారు.సెప్టెంబర్ 9న మధ్యాహ్నం 12 గంటలకు రాజశేఖర్‌రెడ్డి నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, కారు డ్రైవర్ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# మియాపూర్‌లో ఘనంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**సామాన్యుడి అస్త్రం / మియాపూర్:**

పర్యావరణహిత వినాయక చవితి వేడుకలను ప్రోత్సహిస్తూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్ పరిధిలోని ప్రజయ్ షెల్టర్స్, శ్రీరంగాపురం కాలనీల్లో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు.ప్రజయ్ షెల్టర్స్‌లో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యలమంచి ఉదయ్ కిరణ్, స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు. సంప్రదాయాలను గౌరవిస్తూనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఉదయ్ కిరణ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.శ్రీరంగాపురం కాలనీలో అసోసియేషన్ అధ్యక్షుడు కేశవరావు, మూర్తి, ఇతర స్థానిక నాయకులతో కలిసి విగ్రహాలను పంపిణీ చేశారు. "మట్టి వినాయకుడిని పూజిద్దాం--పర్యావరణాన్ని పరిరక్షిద్దాం" అని యలమంచి ఉదయ్ కిరణ్ పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# 'ఢీ 10' రాజు రిమాండ్‌లో.. మియాపూర్ పోలీసుల మౌనం వెనుక ఏముంది

- యువతి ఫిర్యాదుతో ఈ నెల 9న కేసు నమోదు చేసినట్లు సమాచారం
- న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించిన పోలీసులు
- సెలబ్రిటీ అరెస్టు వివరాలు ఆలస్యంగా వెలుగులోకి రావడంపై అనుమానాలు





4:03
1307_2026-Miyapur PS(Cy...

FIRST INFORMATION REPORT
(Under section 173 and 176 BNSS)
T.S.P.M. Orders 470,500

1. District Cyberabad P.S. Miyapur Year 2026 FIR No. 1307/2026 Date 09-09-2026
2. Acts & Section(s): 69,318(4) BNS
3. a) Occurrence of Offence: Day Wednesday Date & Time From
Date & Time To Prior To 09-09-2026 15:00:00 Time Period
b) Information Received at P.S.: Date & Time 09-09-2026 16:00:00
General Diary Reference: Entry No 1600 Date & Time 09-09-2026 16:00:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
a) Distance and Direction From P.S.: 2.5 Km, South-East Beat No. 4
b) Address Place H.No.1759, 6th Floor, Flat No.601 Area/Mandal Serilingampally Street/Village Gokul plots
City/District RANGA REDDY State Telangana PIN
c) In case, outside the limit of this Police Station, then
Name of P.S. District
6. Complainant / Informant:
a) Name Smt. Velagapudi Sirisha
b) Father's /Husband's Name Velagapudi Srinivas Rao (Late).
c) Date/Year of Birth Age 28 Years
d) Nationality India e) Caste Others
f) Passport No Date of Issue Place of Issue
g) Occupation Business Mobile No. 9052363689
h) Address House No H.No.1759, 6th Floor, Flat No.601 Area/Mandal serilingampally Street/Village Miyapur
City/District RANGA REDDY State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
Serial No : 1
a) Name Raju
b) Father's /Husband's Name
c) Occupation d) Caste e) Gender Male
f) Age Nationality India
g) Address
House No Street/Village Area/Mandal
City/District State TELANGANA PIN
h) Phone(Off) Phone(Resi) Cell No
i) Email
Physical features, deformities and other details of the Suspect:

| S. No. | Sex | Date/Year of Birth | Build | Height (cms) | Complexion | Identification Marks(s) |
|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 |

**సామాన్యుడి అస్త్రం / మియాపూర్:**

బుల్లితెర డ్యాన్స్ రియాలిటీ షో ద్వారా ప్రేక్షకులకు చేరువైన 'ఢీ 10' విజేత రాజు ఇప్పుడు తీవ్రమైన ఆరోపణల కేసులో చిక్కుకున్నాడు. తనపట్ల అసభ్యంగా ప్రవర్తించడంతోపాటు లైంగికంగా వేధించాడంటూ ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. రాజును అదుపులోకి తీసుకొని న్యాయస్థానం ఎదుట హాజరుపరిచిన అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు తెలుస్తోంది.

**యువతి ఫిర్యాదుతో కేసు**

డ్యాన్సర్‌గా, కొరియోగ్రాఫర్‌గా గుర్తింపు పొందిన రాజు తనను వేధించాడంటూ బాధిత యువతి మియాపూర్ పోలీసులను ఆశ్రయించినట్లు సమాచారం. ఆమె ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ జరిపి, అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిన అనంతరం ఈ నెల 9న కేసు నమోదు చేసినట్లు తెలిసింది.కేసు నమోదు చేసిన తర్వాత రాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు, న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాలతో అతన్ని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. ప్రస్తుతం రాజు జైలులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కేసులో నమోదు చేసిన చట్టపరమైన సెక్షన్లు, ఎఫ్ఐఆర్ నంబర్, ఫిర్యాదులో పేర్కొన్న పూర్తి ఆరోపణలపై పోలీసుల నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

**సెలబ్రిటీ అరెస్టు.. సమాచారం బయటకు రాలేదెందుకు?**

సాధారణంగా సినీ, టెలివిజన్ రంగాలకు చెందిన వ్యక్తిపై తీవ్రమైన ఆరోపణలతో కేసు నమోదై, అరెస్టు జరిగితే ఆ సమాచారం వెంటనే వెలుగులోకి వస్తుంది. కానీ రాజుపై ఈ నెల 9నే కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెబుతున్నప్పటికీ, ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి రావడం చర్చనీయాంశమైంది.బాధితురాలి గుర్తింపు, వ్యక్తిగత వివరాలను రహస్యంగా ఉంచడం చట్టపరంగా తప్పనిసరి. దర్యాప్తునకు ఆటంకం కలగకుండా కొన్ని వివరాలను వెల్లడించకపోవడాన్ని కూడా అర్థం చేసుకోవచ్చు. అయితే కేసు నమోదు, అరెస్టు, రిమాండ్ వంటి ప్రాథమిక వివరాలపై అధికారిక సమాచారం ఎందుకు ఇవ్వలేదన్న ప్రశ్నకు మియాపూర్ పోలీసులు సమాధానం చెప్పాల్సి ఉంది.రాజు అరెస్టు విషయాన్ని నిజంగానే గోప్యంగా ఉంచారా? దర్యాప్తు ప్రయోజనాల కోసమే వివరాలు వెల్లడించలేదా? లేక మరేదైనా కారణం ఉందా? అనే ప్రశ్నలు ప్రస్తుతం బుల్లితెర వర్గాలతోపాటు సామాజిక మాధ్యమాల్లో వినిపిస్తున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి పూర్తి వివరాలు వెల్లడిస్తేనే ఈ సందేహాలకు తెరపడే అవకాశం ఉంది.

**ఆరోపణల నిజానిజాలు దర్యాప్తులోనే..**

మరోవైపు బాధిత యువతి ఫిర్యాదును అత్యంత సున్నితంగా పరిశీలించి, ఆమెకు అవసరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి సెలబ్రిటీ అయినా, సామాన్యుడైనా చట్టం ముందు సమానమే. అదే సమయంలో న్యాయస్థానం దోషిగా నిర్ధారించే వరకు రాజుపై ఉన్నవి ఆరోపణలు మాత్రమేనన్న విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలి. ఈ కేసులో నిజానిజాలు పోలీసుల దర్యాప్తు, న్యాయస్థాన విచారణలో తేలాల్సి ఉంది.

# నిమజ్జనంతో అంతం కాదు.. మొక్కగా చిగురించే 'సీడ్ గణపతి



- సైబరాబాద్ సీపీ ఎం.రమేష్‌కు సీడ్ గణపతిని అందజేసిన చిర్రా రవీందర్ యాదవ్
- విగ్రహంలో విత్తనాలు.. నిమజ్జనం తర్వాత మొక్కగా ఎదిగేలా ప్రత్యేక తయారీ
- పర్యావరణహిత కార్యక్రమాన్ని అభినందించిన పోలీస్ కమిషనర్

**సామాన్యుడి అస్త్రం / సైబరాబాద్:**

వినాయకుడిపై భక్తి.. ప్రకృతిపై బాధ్యత ఈ రెండింటినీ కలుపుతూ చిర్రా రవీందర్ యాదవ్ చేపట్టిన 'సీడ్ గణపతి' కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. వినాయక చవితిని పురస్కరించుకొని ఆయన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం.రమేష్‌ను కలిసి పర్యావరణహితంగా రూపొందించిన సీడ్ గణపతి విగ్రహాన్ని అందజేశారు.సహజంగా కరిగిపోయే మట్టితో ఈ విగ్రహాలను రూపొందించి, వాటిలో మొక్కల విత్తనాలను పొందుపరిచారు. నిమజ్జనం అనంతరం విగ్రహంలోని విత్తనాలు మొలకెత్తి మొక్కలుగా ఎదిగే విధంగా వీటిని తయారు చేశారు. వినాయకుడిని భక్తిశ్రద్ధలతో పూజించడంతోపాటు ప్రకృతిని కాపాడుకోవాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్తోంది.సీడ్ గణపతి కార్యక్రమాన్ని సీపీ ఎం.రమేష్ అభినందించారు. పండుగల సమయంలో పర్యావరణానికి హాని కలగకుండా ప్రజల్లో అవగాహన పెంచే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. "భక్తితో గణపతిని పూజిద్దాం.. బాధ్యతతో ప్రకృతిని కాపాడుదాం" అని పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణహిత విగ్రహాలను ఉపయోగించి కాలుష్య నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు.

# ప్లాస్టర్ గణపతికి గుడ్‌బై.. పదివేల ఇళ్లకు మట్టి వినాయకులు!



- నాలుగు రోజులుగా నరసాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంపిణీ
- పది వేల మట్టి ప్రతిమలు, పూజా పుస్తకాలు అందించిన పిప్పళ్ళ సుప్రజ దంపతులు
- పర్యావరణ పరిరక్షణతోపాటు పేదలకు అండగా నిలవాలని పిలుపు

**సామాన్యుడి అస్త్రం / నరసాపురం:**

వినాయక చవితి అంటే భక్తి మాత్రమే కాదు.. ప్రకృతిపై బాధ్యత కూడా ఉండాలనే సందేశాన్ని జనసేన వీర మహిళ, ప్రముఖ న్యాయవాది, సమాజ సేవకురాలు పిప్పళ్ళ సుప్రజ ఆచరణలో చూపిస్తున్నారు. రాబోయే వినాయక చవితిని పురస్కరించుకొని తన భర్త సురేష్‌బాబుతో కలిసి నాలుగు రోజులుగా నరసాపురం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో మట్టి వినాయక ప్రతిమలు, పూజా పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కప్పరు గ్రామంలోని భక్తులకు ప్రతిమలు, పూజా పుస్తకాలు అందజేశారు.

**పదివేల ప్రతిమలు.. పదివేల పూజా పుస్తకాలు**

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఇప్పటివరకు సుమారు పది వేల మట్టి వినాయక ప్రతిమలు, మరో పది వేల పూజా పుస్తకాలను పంపిణీ చేసినట్లు సుప్రజ తెలిపారు. గ్రామాలకు ప్రతిమలు చేరగానే చిన్నారుల నుంచి పెద్దల వరకు ఆనందంగా స్వీకరించారు. ధనిక--పేద అనే తేడా లేకుండా ప్రతి కుటుంబం భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని పూజించాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆమె వివరించారు.

**ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పర్యావరణానికి ముప్పు**

ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారుచేసిన విగ్రహాల కారణంగా నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. రసాయన రంగులు, ప్లాస్టర్ విగ్రహాలతో పర్యావరణానికి హాని కలుగుతుందని, ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించాలని సూచించారు. ఇంట్లో మట్టి వినాయక ప్రతిమను ప్రతిష్ఠించుకొని సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించడం శ్రేయస్కరమని భక్తులకు అవగాహన కల్పించారు.పండుగ ఆనందం ఒక్కరోజుతో ముగిసిపోకూడదని, మనం పూజించే ప్రకృతి కూడా సురక్షితంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి భక్తుడిపై ఉందని, మట్టి ప్రతిమల వినియోగంతోనే కాలుష్యరహిత వినాయక చవితి సాధ్యమవుతుందని చెప్పారు.

**పేదల కన్నీళ్లు తుడవడమే నిజమైన సేవ**

తాను గత కొన్నేళ్లుగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు సుప్రజ తెలిపారు. పేదలకు ప్రతి నెలా ఒకరోజు అన్నదానం, వస్త్రదానం నిర్వహించడంతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలు ఎంతోమంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు."మన చుట్టూ ఉన్న ఒక పేద కుటుంబానికి సాయం చేసి, వారి ఇంట్లో సంతోషం నింపగలిగితే అంతకంటే గొప్ప పూజ మరొకటి ఉండదు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకొచ్చి పేదలు, రోగులు, నిరాశ్రయులకు తమ వంతు సహాయం అందించాలి" అని సుప్రజ పిలుపునిచ్చారు.భక్తి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ---ఈ మూడింటినీ కలిపి నిర్వహిస్తున్న మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.


# పర్యాటక కేంద్రాల్లో కళాకారులకు ఉపాధి



హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

తెలంగాణ వర్షాకాల సమావేశాలు( ఆరో రోజు కొనసాగుతున్నాయి. శాసన మండలిలో మంత్రి జూపల్లి కృష్ణారావు( మాట్లాడుతూ... 8500 మంది కళాకారులకు గుర్తింపుకార్డులు ఇచ్చినట్లు తెలిపారు. కళాకారులకు రూ. 3500 చొప్పున పింఛన్ ఇస్తున్నామని చెప్పారు. గద్దర్ ఫౌండేషన్ కింద రూ. 3 కోట్లు కేటాయించామన్న మంత్రి జూపల్లి వృద్ధ కళాకారులకు ప్రతినెలా పింఛన్లు ఇస్తున్నామని వెల్లడించారు. పద్మశ్రీ గ్రహీతలకు రూ .25 లక్షల చొప్పున ఇచ్చామని తెలిపారు. వాళ్లకు నెలకు రూ. 25 వేల చొప్పున పింఛన్ ఇస్తున్నామని వెల్లడించారు.జానపద కళాకారుల సేవల వినియోగంపై యోచిస్తున్నట్లు స్పష్టం చేశారు. కళాకారుల నైపుణ్యాలు పెంచడానికి చర్యలు చేపట్టమన్నారు. పర్యాటక కేంద్రాల్లో వేదికలు ఏర్పాటు చేసి కళాకారులకు ఉపాధి కల్పిస్తామన్నారు. పర్యాటకులకు వినోదం కల్పించేందుకు కళారూపాలను ప్రదర్శిస్తామన్నారు. సాంస్కృతిక శాఖ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి( చేతుల మీదుగా ప్రభాత భేరి కార్యక్రమం చేపట్టామన్నారు. గంజాయి, మద్యం పారద్రోలేందుకు కళాకారుల ద్వారా ప్రదర్శనలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమాజంలో అసమానతలపై చైతన్యపరుస్తామని సూచించారు.

# ప్రతి నియోజకవర్గానికి ఒక స్టేడియం: మంత్రి వాకిటి



హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

తెలంగాణ వర్షాకాల సమావేశాలు( ఆరో రోజు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి ఒక స్టేడియం నిర్మిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. శాసన మండలిలో క్రీడా విధానంపై మంత్రి వాకిటి ప్రసంగించారు. తెలంగాణలో క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామ పంచాయతీ నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మహిళా క్రీడాకారుల ప్రోత్సాహానికి ప్రతి జిల్లాకు రూ. 2.5 లక్షలు విడుదల చేశామని వెల్లడించారు.తెలంగాణ బడ్జెట్లో కేటాయింపులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. క్రీడా విధానంలో మౌలిక సౌకర్యాలు, నైపుణ్యాలు పెంచతామని పేర్కొన్నారు. గచ్చిబౌలి స్టేడియాన్ని రూ. 700 కోట్లతో తీర్చిదిద్దుతామని వివరించారు.క్రీడా స్పృహ కలిగే సమాజాన్ని నిర్మించే పనిలో ఉన్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ వర్సిటీ స్థాపించామన్నారు. క్రీడాకారులకు చికిత్స కోసం ప్రత్యేక ఆస్పత్రి నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. సీఎం కప్ లో 3.36 లక్షల మంది, సీఎం కప్ రెండో ఎడిషన్ లో 5 లక్షలకు పైగా మందిని గుర్తించామని స్పష్టం చేశారు.

# 1980ం రెట్రో ట్రెండ్‌పై పోలీసుల వార్నింగ్



## 1980ల నాటి ఫోటో కావాలా? నకిలీ యాప్‌ల పట్ల జాగ్రత్త!

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

సోషల్ మీడియా యూజర్లు, కొత్త కొత్తగా వచ్చే ఫోటో యాప్స్, ఫోటోస్ ఎడిట్ చేసుకునే వారిని సైబర్ క్రైమ్ పోలీసులు() వార్నింగ్ ఇచ్చారు. తాజాగా ఎక్కడ చూసిన 1980ం ఫోటోస్ ట్రెండ్ నడుస్తోంది. వాట్సాప్ డీప్, ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ లో అవే కనిపిస్తున్నాయి. 1980ం రెట్రో ఫొటో ట్రెండ్ యూజర్లను సైబర్ క్రైమ్ పోలీసుల అప్రమత్తం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు షేర్ చేయొద్దని సూచించారు.ట్రెండింగ్ పేరుతో వచ్చే ఫైల్స్ డౌన్‌లోడ్ చేయొద్దని సూచించారు. తెలియని యాప్‌లతో ఫోన్‌లోని ఫొటోలు, డేటా దుర్వినియోగమయ్యే అవకాశముందని వివరించారు. ఫొటోలు అప్‌లోడ్ చేసే విషయంలో అప్రమత్తంగా ఉండాలన్న పోలీసులు ా×తో ఫొటోలను మార్ఫింగ్ చేసి నకిలీ ఫొటోలు, వీడియోలు సృష్టించే ప్రమాదన్నారు. ఫొటోలను మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడే అవకాశముందని జాగ్రత్తగా ఉండాలని సైబర్ పోలీసులు పేర్కొన్నారు,

# ధరణి పేరుతో బీఆర్ఎస్ భూదందా

**బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో లక్షల ఎకరాల అక్రమాలు**
**ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు**
**దివాలా తీసిన విదేశీ కంపెనీకి ధరణి నిర్వహణ బాధ్యతలు**
**బండారం బయటపడుతుందనే బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారు**
**పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది**
**అసెంబ్లీలో మంత్రి తీవ్ర ఆగ్రహం**



హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని లక్షలాది ఎకరాల భూములను ఆక్రమించిందని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. శనివారం శాసనసభలో 22-ఏ నిషేధిత భూములపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల ఆస్తులకు పూర్తిస్థాయిలో రక్షణ కల్పించడమే తమ ప్రభుత్వ రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ రెవెన్యూ శాఖను తన వద్దే ఉంచుకుని భూ అక్రమాలకు పాల్పడ్డారని పొంగులేటి విమర్శించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత ప్రభుత్వం పాలన సాగించిందని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి అప్పగించారని, పోర్టల్‌పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి వేళల్లో రిజిస్ట్రేషన్లు చేశారని ఆరోపించారు.పోర్టల్‌లోని సాంకేతిక లోపాల వల్ల లక్షలాది మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, ఈ క్రమంలో తీవ్ర మనస్తాపానికి గురై వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం, వారి బంధువులు మాత్రమే లబ్ధి పొందారని, సామాన్య ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. శాసనసభ సాక్షిగా తమ అక్రమాలు బయటపడుతుండటంతోనే గత పాలకులు చర్చ నుంచి పారిపోతున్నారని పొంగులేటి ఎద్దేవా చేశారు. భూ పరిపాలన, ధరణి పోర్టల్ అంశాలపై సభలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది.

## పేదల భూములను దోచుకునేందుకే ధరణిని తీసుకొచ్చారు..

'పేదల భూములను దోచుకునేందుకే ధరణిని తీసుకొచ్చారు. తప్పు చేసినవారు.. తల వంచుకుంటారని.. పాపం చేసినవారు పారిపోతారు. ఈరోజు శాసనసభ సాక్షిగా అదే అక్షరాలా నిజమైంది. ఈ భూములపై చర్చకు ముఖం చాటేయడం బీఆర్ఎస్ నేతలకు కొత్తేమీ కాదు. సభలో గందరగోళం సృష్టించి ఉద్దేశపూర్వకంగానే పారిపోయారు. కేసీఆర్ హయాంలో రెవెన్యూ శాఖలో భారీ స్కాం చేశారు. అడ్డగోలుగా నొక్కేసిన భూముల లెక్కలు చిన్నవి కాదు. బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి పారిపోవచ్చు.. కానీ నాలుగు కోట్ల మంది ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. తెలంగాణ కోసం పలువురు యువకులు ఆత్మబలిదానాలు చేశారు. యూపీఏ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను ప్రజలు ఎన్నుకున్నారు. పేదలకు పూర్తి హక్కులు వస్తాయని ప్రజలు కలలు కన్నారని.. కానీ తెలంగాణను వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారు. వారి ఆస్తులు.. బంధువుల ఆస్తులు పెంచుకునేందుకే తెలంగాణను వాడుకున్నారు. భూముల విషయంలో ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగింది. రెవెన్యూ శాఖ మొత్తం అప్పటి ముఖ్యమంత్రి కన్నుసైగల్లోనే నడిచింది. రెండోసారి కూడా రెవెన్యూ శాఖను కేసీఆర్ తన వద్దే ఉంచుకున్నారు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ధ్వజమెత్తారు.

## భూ రికార్డులు, హక్కుల విషయంలో పారదర్శకత అవసరం..

'భారతీయ సంస్కృతిలో మట్టికి--మనిషికి విడదీయరాని బంధం ఉంది. భూమి కేవలం ఆస్తి కాదని.. రైతు చెమటకు ప్రతీక. కుటుంబ భవిష్యత్తుకు భూమే భరోసా.. ఆత్మగౌరవానికి నిలువెత్తు సాక్ష్యం. కష్టపడి కొనుగోలు చేసిన చిన్న స్థలమైనా.. పంట పొలమైనా ఎంతో విలువైనదే. తరతరాలుగా వారసత్వంగా వస్తున్న భూములతో కుటుంబాల అనుబంధం ఉంది. భూమికి సంబంధించిన ప్రతి నిర్ణయం అత్యంత బాధ్యతతో ఉండాలి. భూ రికార్డులు, హక్కుల విషయంలో పారదర్శకత అవసరం. సాంకేతికతతో భూ రికార్డుల ఆధునికీకరణ జరగాలి. చిన్న రైతులు, సామాన్యుల భూ హక్కులకు సంపూర్ణ రక్షణ కల్పించాలి. భూమి విషయంలో జరిగే చిన్న తప్పు.. కుటుంబ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. భూ పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం కీలకం. మట్టి మీద హక్కు అంటే.. కుటుంబ భవిష్యత్తుపై హక్కు' అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ఖైరతాబాద్ వినాయకుడు.. నేటి నుంచి 24వ తేదీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు



**భక్తుల దర్శనానికి సిద్ధమవుతున్న ఖైరతాబాద్ వినాయకుడు**
**భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ ఆంక్షలు**
**ఉత్సవాలు పూర్తయ్యేంత వరకు భక్తులు సహకరించాలని కోరిన పోలీసులు**

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్‌లో అత్యంత ప్రసిద్ధి చెందిన ఖైరతాబాద్ బడా గణేశ్ విగ్రహ ప్రతిష్టాపన, నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాయింట్ కమిషనర్ (ట్రాఫిక్) జోయల్ డేవిస్ కీలక ఆంక్షలు ప్రకటించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ నెల 12వ తేదీ నుంచి 24వ తేదీ వరకు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ మళ్లింపులు అమలులో ఉంటాయని స్పష్టం చేశారు.

**ప్రధాన ట్రాఫిక్ మళ్లింపు వివరాలు:**

రాజీవ్‌గాంధీ విగ్రహం జంక్షన్: పీవీ విగ్రహం వైపు నుంచి రాజీవ్‌గాంధీ విగ్రహం మీదుగా మింట్‌కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద నిరంకారి జంక్షన్ వైపు మళ్లిస్తారు.

రాజ్‌దూత్ లేన్: రాజ్‌దూత్ లేన్ మీదుగా బడా గణేశ్ వైపు వెళ్లే ట్రాఫిక్‌ను ఇక్బాల్ మినార్ వైపు పంపిస్తారు.

మింట్ కాంపౌండ్: మింట్ కాంపౌండ్ మీదుగా ఐమాక్స్ వైపు వెళ్లే వాహనాలను మింట్ కాంపౌండ్ లైన్ వద్ద సెక్రటేరియట్ ఎక్స్ రోడ్డు వైపు, మింట్ కాంపౌండ్ వైపు వెళ్లే వాహనాలను నెక్లెస్ రోటరీ వద్ద సెక్రటేరియట్ జంక్షన్ లేదా ఖైరతాబాద్ ఫ్లైఓవర్ వైపు మళ్లిస్తారు.

ఖైరతాబాద్ పోస్ట్‌ఆఫీస్ దారి: ఖైరతాబాద్ పోస్ట్‌ఆఫీస్ లేన్ మీదుగా రైల్వేగేటు వైపు వెళ్లే వాహనాలను పోస్ట్‌ఆఫీసు జంక్షన్ వద్ద పాత సైఫాబాద్ పోలీస్ స్టేషన్ జంక్షన్ వైపు పంపిస్తారు.

**భక్తుల వాహనాలకు కేటాయించిన పార్కింగ్ స్థలాలు:**

నెక్లెస్ రోటరీ, ఎన్టీఆర్ గార్డెన్ వైపు నుంచి వచ్చే భక్తుల వాహనాలను రేస్ కోర్సు రోడ్, ఎన్టీఆర్ ఘాట్, ఐమ్యాక్స్ థియేటర్ పక్కన ఉన్న హెచ్‌ఎండీఏ పార్కింగ్ స్థలంతో పాటు ఐమ్యాక్స్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్క్ చేయాల్సి ఉంటుంది. అలాగే ఖైరతాబాద్ జంక్షన్ వైపు నుంచి వచ్చే వాహనాలను విశ్వేశ్వరయ్య భవన్ ప్రాంగణంలో పార్కింగ్ చేయాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు. గణేశ్ నిమజ్జన ఉత్సవాలు పూర్తయ్యే వరకు వాహనదారులు, భక్తులు ఈ ఆంక్షలకు సహకరించాలని కోరారు.

# ఆరో రోజు అసెంబ్లీ సమావేశాలు.. 22ఏ పై చర్చ

హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం

తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు(ఆరో రోజు కొనసాగనున్నాయి. శనివారం ఉదయం 10 గంటలకు స్పీకర్ గడ్డం ప్రసాద్() శాసనసభ సమావేశాలు ప్రారంభించనున్నారు. నేడు శాసనసభలో రెండు బిల్లులు, రెండు స్వల్పకాలిక చర్చలు జరగనున్నాయి. తెలంగాణ ప్రజా విశ్వాసం నిబంధనల సవరణ బిల్లు పరిశీలించనున్నారు. మంత్రి శ్రీధర్ బాబుబిల్లుకు ఆమోదం తెలపాలని ప్రతిపాదించనున్నారు. కోర్ అర్బన్ రీజియన్ సమగ్ర పరిపాలన బిల్లునుఆమోదింప చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సభలో ప్రతిపాదించనున్నారు. అసెంబ్లీలో 22ఏ నిషేధిత జాబితాపై స్వల్పకాలిక చర్చ జరగనుంది. రిజిస్ట్రేషన్ చట్టం సెక్టార్ 22ఏకుసంబంధించిన సమస్యలు, ఎల్ నినో ప్రభావాలు- నివారణ చర్యలు అనే అంశంపై సభలో చర్చించనున్నారు. సభ నుంచి సస్పెండ్ నేపథ్యంలో బీఆర్ఎస్ నిరసన( కార్యక్రమాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణం వెలుపల భారీ భద్రత ఏర్పాట్లు చేశారు.



# హైదరాబాద్‌కు కొత్త పాలనా వ్యవస్థ

**నగరాన్ని బ్లూ, గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతాం: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుప్రభుత్వ పథకాలు కోర్ అర్బన్ రీజియన్ బిల్లు-కు శాసనసభ ఆమోదం**



**హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

హైదరాబాద్ మహానగరానికి() రాబోయే 20-30 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా కొత్త పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని.. ఇందుకోసమే 'కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) బిల్లు()'ను తీసుకొచ్చామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు) స్పష్టం చేశారు. పాత మున్సిపల్ చట్టాన్ని మార్చడమే కాకుండా, హైదరాబాద్ మహానగర భవిష్యత్తు విస్తృతి, అవసరాలు, సంక్లిష్టతకు అనుగుణంగా సమర్థవంతమైన పాలనా వ్యవస్థను ఏర్పాటు చేయడమే 'క్యూర్'బిల్లు ముఖ్య ఉద్దేశమ ని పేర్కొన్నారు.'ఒకే నగరం-ఒకే పాలన-ఒకే చట్టం' ఆలోచనతో క్యూర్ వ్యవస్థను రూ పొందించామని.. ప్రజలకు మరింత చేరువ గా, వేగంగా, పారదర్శకంగా, సమన్వయం తో పాలన అందనుందని మంత్రి పేర్కొన్నా రు. శనివారం శాసనసభలో 'క్యూర్'బిల్లును ప్రవేశపెట్టిన అనంతరం మంత్రి మాట్లాడా రు. హైదరాబాద్ విస్తీర్ణం, జనాభా, అవసరా లు గణనీయంగా పెరిగిన నేపథ్యంలో 1955 నాటి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టం.. ప్రస్తుత మహానగర్ అవసరాలు తీర్చలేదని తెలిపారు. అప్పట్లో 10-15 లక్షల జనాభాను దృష్టిలో పెట్టుకుని రూ పొందించిన చట్టం.. ఇప్పుడు 1.30 కోట్లకు చేరిన హైదరాబాద్ జనాభా అవసరాలను తీర్చలేదన్నారు. గత ఏడు దశాబ్దాల్లో హైదరాబాద్ రూపురేఖలు పూర్తిగా మారిపోయా యని.. చార్మినార్ నుంచి హైటెక్ సిటీ వరకు, మూసీ తీరం నుంచి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వరకు హైదరాబాద్ ఎంతో విస్తరించిందని పేర్కొన్నారు. ఇలాంటి మహానగరాన్ని 1955 నాటి చట్టంతో పాలించడం సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు.

**హైదరాబాద్ తెలంగాణ గ్రోత్ ఇంజిన్..**

హైదరాబాద్ కేవలం నగరం కాదని.. తెలంగాణ ఆర్థిక ప్రగతికి ప్రధాన గ్రోత్ ఇంజ న్ అని శ్రీధర్‌బాబు అన్నారు. ఐటీ, ఫార్మా, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, డిఫెన్స్, లైఫ్ సైన్సెస్, డేటా సెంటర్లు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు కేంద్రంగా మారిందన్నారు. 2025--26లో తెలంగాణ జీఎస్‌డీపీ రూ.17.82 లక్షల కోట్లకు చేరిందని, గత ఏడాది రూ.16.09 లక్షల కోట్లతో పోలిస్తే 10.7 శాతం వృద్ధి నమోదైందని వివరించా రు. క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లాలు రాష్ట్ర ఆర్థిక ఉత్పత్తిలో ముందున్నాయని తెలిపారు.తెలంగాణ రైజింగ్--2047 లక్ష్యాలను సాధించాలంటే హైదరాబాద్ మరింత బలపడాన్నారు. తెలంగాణను 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముందుకు వె ళు న్నామని మంత్రి తెలిపారు. ఆ లక్ష్యాల సాధనలో హైదరాబాద్ కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. ప్రపంచ స్థాయి పెట్టుబ డులు హైదరాబాద్‌కు రావాలని, ఉద్యోగ అవకాశాలు పెరగడంతోపాటు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని ఆకాంక్షించారు.

# లైంగిక వేధింపుల ఆరోపణలు.. 'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్




**లైంగికంగా వేధించాడని ఓ యువతి ఫిర్యాదు**
**సినిమా అవకాశాల పేరుతో మోసం చేశాడని ఆరోపణ**
**నిందితుడిని రిమాండ్‌కు తరలించిన మియాపూర్ పోలీసులు**

**హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును హైదరాబాద్ మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది.వివరాల్లోకి వెళితే.. ఓ యువతి ఈ నెల 9న మియాపూర్ పోలీసులకు రాజుపై ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధించాడని, సినీ రంగంలో అవకాశాల పేరుతో వంచించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.అయితే, రాజు అరెస్ట్ విషయాన్ని పోలీసులు ఇన్ని రోజులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ వార్త బయటకు రావడంతో చర్చనీయాంశంగా మారింది. యువతి చేసిన ఆరోపణలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు ముగిసిన తర్వాత వెల్లడయ్యే అవకాశం ఉంది.

# కేసీఆర్ నా సూచనలు పట్టించుకోలేదు.. రేవంత్ రెడ్డి ఆ తప్పు చేయకూడదు



**హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ చేయడానికి నిధులు మంజూరు చేయడాన్ని స్వాగతించిన రాజాసింగ్**
**నిధుల వినియోగంలో స్థానిక ఎమ్మెల్యేలను భాగస్వాములు చేయాలని విన్నపం**
**ముందుగా బస్తీలు, గల్లీల్లో ప్రాథమిక సమస్యలు తీరాలని సూచన**

**హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

తెలంగాణ శాసనసభలో 'కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లు' పై జరిగిన చర్చ సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారుల తీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలో ఎమ్మెల్యేల ప్రతిపాదనలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదంటూ ఆవేదన వ్యక్తం చేసిన ఆయన... శాసనసభ్యులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లేదా ప్రజా సమస్యలపై సూచనలు చేసినా కనీసం పట్టించుకునే పరిస్థితి లేదని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కోట్లాది నిధులు మంజూరు చేయడం ఆహ్వానించదగిన పరిణామమే అయినప్పటికీ... ఆ నిధుల వినియోగంలో స్థానిక ఎమ్మెల్యేలకు తగిన భాగస్వామ్యం కల్పించాలని కోరారు.గత బీఆర్ఎస్ పాలనలో అప్పటి సీఎం కేసీఆర్ కూడా హైదరాబాద్‌ను గొప్పగా అభివృద్ధి చేయాలని భావించినప్పటికీ... హైదరాబాద్ ప్రజాప్రతినిధులతో సమన్వయ సమావేశాలు పెట్టాలని తాను ఇచ్చిన సూచనలను ఆయన పట్టించుకోలేదని రాజాసింగ్ గుర్తుచేశారు. ఇప్పుడైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ తప్పు చేయకుండా, నగర పరిధిలోని ఎమ్మెల్యేలందరితో కలిసి ప్రత్యేక సమన్వయ సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, స్థానిక సమస్యలపై ప్రజాప్రతినిధుల సలహాలు తీసుకోవాలని కోరారు.హైదరాబాద్ నగరం అంతర్జాతీయ స్థాయికి చేరాలంటే ముందుగా బస్తీలు, గల్లీలలో ఉన్న ప్రాథమిక సమస్యలు తీరాలని రాజాసింగ్ పేర్కొన్నారు. నగరంలో తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థల మధ్య తీవ్ర అస్తవ్యస్త పరిస్థితి నెలకొందని... మంచినీటి సరఫరా ప్రారంభమైన మొదటి 30 నిమిషాలు మురికి నీరే వస్తోందని సభ దృష్టికి తెచ్చారు. కొన్ని ప్రాంతాలలో అర్ధరాత్రి లేదా తెల్లవారుజామున 3, 4 గంటలకు నీరు విడుదల చేస్తుండటంతో ప్రజలు నిద్రలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తగినంత రవాణా, డ్రైనేజీ సదుపాయాలు ఉన్నాయో లేదో పరిశీలించకుండానే బహుళ అంతస్తుల (హైరైజ్) భవనాలకు అనుమతులు ఇవ్వడం వల్ల సమస్య మరింత సంక్లిష్టంగా మారుతోందని విమర్శించారు.

# వినాయక చవితికి ప్రయాణికులకు ఆర్టీసీ షాక్.. చార్జీల బాదుడుపై ప్రయాణికులు ఫైర్!



**హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

వినాయక చవితి పండుగతో పాటు వీకెండ్ కూడా రావటంతో అందరూ తమ సొంత ఊళ్లకు వెళ్ళటానికి బస్టాండ్ ల బాట పట్టారు. వినాయక చవితి సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని స్పెషల్ బస్సులను ఏర్పాటు చేసిన ఆర్టీసీ భారీగా బాదుడుకు తెరతీసింది. ఏకంగా 40 శాతం అదనపు భారం మోపింది.హైదరాబాద్ నుంచి హన్మకొండకు వెళ్లే ఏసీ బస్సు టికెట్ సాధారణంగా రూ.420 ఉంటుంది అయితే పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులలో అదే ప్రయాణానికి రూ.570 వసూలు చేస్తోంది ఆర్టీసీ. పండుగకు ఊరికి వెళ్లాలనుకునేవారికి ఆర్టీసీ ఈ చార్జీలతో అదనపు భారం మోపింది. ఇది సామాన్య , మధ్యతరగతి ప్రజలకు ఊహించని ఆర్థిక భారం అని చెప్పొచ్చు. అంతేకాదు రాజధాని బస్సులలో రిజర్వేషన్ చ చేసుకున్న వారు సైతం బస్సుల్లో ఎక్కే పరిస్థితి ఉండటం లేదు.ఒక్కోసారి రిజర్వేషన్ చేసుకుని కూడా సూపర్ లగ్జరీ, ఎక్స్ ప్రెస్ వంటి బస్సులలో ప్రయాణం చెయ్యాల్సి వస్తుంది. . ఒక్క టికెట్‌పై ఏకంగా రూ.150 అదనపు భారం మోపటంపై సాధారణ మధ్యతరగతి ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థపైన అసహనంతో ఉన్నారు, పండుగలు వస్తే చాలు ఈ తరహా చర్యలతో ఆర్టీసీ సామాన్యుల జేబులు గుల్ల చేస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వినాయక చవితి సందర్భంగా పెరిగిన టికెట్ ధర దాదాపు 39 నుంచి 40 శాతంగా ఉందని, ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని అంటున్నారు ప్రయాణికులు.ప్రతి పండుగ సమయంలోనూ ఇలా రద్దీని ఆసరాగా తీసుకుని ఆర్టీసీ ఛార్జీలను పెంచడంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. పండుగల సమయంలో ప్రయాణికులకు ఉపశమనం కల్పించాల్సిన బదులు ఛార్జీలు పెంచడం సరికాదని వారు అభిప్రాయపడుతున్నారు.అలాగే రాయితీ బస్ పాస్ లు పండుగ సమయాల్లో చెల్లుబాటు కావని చెప్పటంతో ఆయా పాస్ లు ఉన్నవారు సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. టీజీఎస్ఆర్టీసీ ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని, పండుగ సందర్భంగా అదనపు ఛార్జీలు వసూలు చేయకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. రద్దీ సమయంలోనూ సాధారణ ధరల్లోనే టికెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.



# కాలం చెల్లిన చట్టాలు రద్దు చేస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, సామాన్యుడి అస్త్రం**

తెలంగాణ వర్షాకాల అసెంబ్లీ సమావేశాలు ఆరో రోజు ప్రారంభమై కొనసాగుతున్నాయి. కోర్ అర్బన్ రీజియన్ ఇంటిగ్రేటెడ్ గవర్నెన్స్ బిల్లును మంత్రి శ్రీధర్ బాబు సభలో ప్రవేశపెట్టారు. పాలన మరింత బలోపేతానికి ప్రజావిశ్వాసం నిబంధనలకే చట్టం తీసుకొస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర చట్టాల్లోని చిన్న, సాంకేతిక ఉల్లంఘనలను నేరపూరిత పరిధి నుంచి తొలగించడం ఉద్దేశమన్నారు. తద్వారా వ్యాపార సౌలభ్య, సులభతర వాణిజ్యం ప్రోత్సాహమే ప్రజా పాలన లక్ష్యమని మంత్రి వెల్లడించారు.జన విశ్వాస చట్ట ద్వారా 180కి పైగా చిన్న నేరాలను నేరపూరిత పరిధి నుంచి తొలగిస్తామన్న మంత్రి చట్టం ద్వారా వ్యాపార నిర్వహణ మరింత సులభతరం అవుతోందని చెప్పారు. 400కు పైగా నేరపూరిత నిబంధనలను గుర్తించామని తెలిపారు. చిన్న నేరాలకు జైలుకు బదులు ద్రవ్య జరిమానాలు వేస్తామన్నారు. కాలం చెల్లిన, అనవసరమైన చట్టాలను రద్దు చేస్తామని వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)ను ప్రోత్సాహిస్తామన్నారు. చాలా కేసుల్లో చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. కేంద్ర చట్టం అందరికీ ఉపయోగపడాలని ఆలోచిస్తున్నామని తెలిపారు. చట్ట నిబంధనలపై అందరికీ అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. వ్యాపార రుణాలకు సంబంధించి బ్యాంకర్లు ఇబ్బందులు పడుతున్నారని శ్రీధర్ బాబు () సూచించారు. వివిధ చట్టాలకు సంబంధించి చట్ట సవరణ చేస్తూ సౌలభ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. చట్టాలకు సంబంధించి కలెక్టర్లు, వ్యాపారులకు అవగాహన కల్పిస్తామన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిబంధనల సవరణ చట్టం ఆమోదించాలని మంత్రి శ్రీధర్ బాబు సభ్యులను కోరారు.



# సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు చిత్తశుద్ధి అమోఘం: కేంద్రమంత్రి జేపీ నడ్డా

**సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబు చొరవను కొనియాడిన కేంద్ర మంత్రి నడ్డా**
**అమరావతి క్వాంటం బయో వ్యాలీకి కేంద్రం పూర్తి సహకారం**
**ఏపీ 'సంజీవని' కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో పరిశీలిస్తామన్న నడ్డా**
**సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సురక్షితంగా ఉందని ప్రశంస**
**'వంటిల్లే ఫార్మసీ-ఆహారమే ఔషధం' అనే నినాదాన్ని సమర్థించిన కేంద్ర మంత్రి**



**అమరావతి, సామాన్యుడి అస్త్రం**

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి జీవనాధారమైన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చూపిస్తున్న చిత్తశుద్ధి, పట్టుదల ప్రశంసనీయమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా కొనియాడారు. కేవలం ఆరోగ్య రంగంపైనే కాకుండా, రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన జలవనరులపైనా ముఖ్యమంత్రికి ఉన్న పట్టు అద్భుతమని ఆయన అన్నారు. శనివారం విజయవాడలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ, హంద్రీ-నీవా వంటి కీలక ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లడంలో చంద్రబాబు చొరవ రాష్ట్ర ప్రగతికి ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. సాగునీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారానే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని, ఈ దిశగా చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. ఆరోగ్య శాఖ మంత్రిగా పర్యటనకు వచ్చినప్పటికీ, రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించడం గమనార్హం.

**అమరావతి బయో వ్యాలీకి కేంద్రం అండ**

రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయ తలపెట్టిన క్వాంటం బయో వ్యాలీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనను జేపీ నడ్డా స్వాగతించారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టుపై మరింత లోతుగా చర్చించేందుకు, అవసరమైన సూచనలు చేసేందుకు త్వరలోనే కేంద్రం నుంచి ఒక సాంకేతిక బృందాన్ని అమరావతికి పంపుతామని వెల్లడించారు. క్వాంటం బయో వ్యాలీ ఏర్పాటుపై ముఖ్యమంత్రి చేసిన సూచనలు, ఆయన విజన్ అద్భుతంగా ఉన్నాయని, వాటిని తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు.

**'సంజీవని'పై ప్రశంసలు.. జాతీయ స్థాయిలో పరిశీలన**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'సంజీవని' కార్యక్రమంపై నడ్డా ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఈ కార్యక్రమం ఒక గొప్ప ముందడుగని అభివర్ణించారు. వ్యాధులను ముందుగానే గుర్తించి, నివారించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని, ఈ లక్ష్యంతో పనిచేస్తున్న సంజీవని కార్యక్రమాన్ని జాతీయ స్థాయిలో అమలు చేసే అవకాశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు కేంద్రం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**చంద్రబాబు సారథ్యంలో ఏపీ సురక్షితం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ సురక్షితమైన చేతుల్లో ఉందని జేపీ నడ్డా అన్నారు. చంద్రబాబు ఒక దార్శనికుడని, నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలోనే కాకుండా, విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలోనూ చంద్రబాబు పోషిస్తున్న పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన "వంటిల్లే ఫార్మసీ-ఆహారమే ఔషధం" అనే మాటను నడ్డా తన ప్రసంగంలో పలుమార్లు ప్రస్తావించారు. ఆ మాటలు నూటికి నూరు శాతం నిజమని, ఆరోగ్యానికి అదే మూల సూత్రమని వ్యాఖ్యానించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రజల్లో అవగాహన పెంచడం ద్వారానే వ్యాధులను దూరం చేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

# భారీ ప్యాకేజీతో పౌల్ట్రీ రంగానికి కొత్త ఊపిరి: అచ్చెన్నాయుడు



**అచ్చెన్నాయుడిని కలిసిన పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు**
**పౌల్ట్రీ రంగం అభివృద్ధి కోసం రూ. 657 కోట్ల ప్యాకేజీ ప్రకటించామన్న అచ్చెన్న**
**ఏపీ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026--29కు ప్రభుత్వం ఆమోదం తెలిపిందని వెల్లడి**

**అమరావతి, సామాన్యుడి అస్త్రం**

రాష్ట్రంలో పౌల్ట్రీ రంగాన్ని బలోపేతం చేసి, పౌల్ట్రీ రైతులకు పూర్తి స్థాయి అండగా నిలిచేందుకు 'ఏపీ పౌల్ట్రీ డెవలప్‌మెంట్ పాలసీ 2026--29'కు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. విజయవాడలో పౌల్ట్రీ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను కలిసిన సందర్భంగా మాట్లాడిన మంత్రి... ఈ రంగం అభివృద్ధికి రూ.657 కోట్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటించామని వెల్లడించారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను పెంచడమే ఈ పాలసీ ప్రధాన లక్ష్యమని చెప్పారు. ముఖ్యంగా కోళ్ల ఫారాలు, హేచరీల రుణాలపై 4 శాతం వడ్డీ రాయితీ, లో-టెన్షన్ ఫారాలకు యూనిట్‌కు రూ.3.75, ఫీడ్ మిక్సింగ్ యూనిట్లకు రూ.4.75 టారిఫ్ క్రమబద్ధీకరణ కల్పించామన్నారు. కొత్త ఎన్విరాన్‌మెంట్ కంట్రోల్డ్ (ఈసీ) పౌల్ట్రీ షెడ్లకు రూ.25 లక్షల వరకు, పాత షెడ్ల ఆధునీకరణకు రూ.20 లక్షల వరకు 25 శాతం క్యాపిటల్ సబ్సిడీ అందించే అవకాశం కల్పించామని తెలిపారు. బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ ద్వారా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏటా 2,720 మదర్ పౌల్ట్రీ యూనిట్లను స్థాపిస్తామన్నారు. పీపీపీ విధానంలో విజయవాడ, విశాఖపట్నం, చిత్తూరు కేంద్రాలుగా ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని, ఫీడ్ వ్యయాన్ని తగ్గించేందుకు కేంద్రంతో చర్చించి నూక బియ్యం సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఆహ్వానించిన టీటీడీ

**సీఎం క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబును కలిసిన బీఆర్ నాయుడు, టీటీడీ సభ్యులు**
**చంద్రబాబుకు వేదాశీర్వచనం పలికిన టీటీడీ వేద పండితులు**
**సాలకట్ల బ్రహ్మోత్సవాలు, నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక బులెటిన్ విడుదల చేసిన టీటీడీ**



**అమరావతి, సామాన్యుడి అస్త్రం**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ బీఆర్ నాయుడు అధికారికంగా ఆహ్వానించారు. అమరావతి సమీపంలోని ఉండవల్లి వద్ద గల సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రిని టీటీడీ చైర్మన్, ఈవోలతో పాటు బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, జానకీదేవి కలసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా టీటీడీ వేద పండితులు సీఎం చంద్రబాబుకు మంత్రోచ్చారణల నడుమ వేదాశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను బహూకరించారు. అనంతరం తిరుమలలో త్వరలో ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాల ముందస్తు ఏర్పాట్లపై టీటీడీ నాయకత్వంతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచి విచ్చేసే సామాన్య భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, అన్నప్రసాద వితరణ, లడ్డూ ప్రసాదాల నిల్వ, భద్రత మరియు పారిశుధ్య నిర్వహణపై సీఎం దిశానిర్దేశం చేశారు. తిరుమలలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు వైభవంగా జరగనుండగా, ఆ తర్వాత నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించేందుకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఈ సాలకట్ల బ్రహ్మోత్సవాల వేళ స్వామివారు వివిధ అలంకారాల్లో చేసే వాహన సేవలు, విశేష ఉత్సవాలు, ముఖ్యమైన ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయ వేళలను భక్తులకు తెలియజేసేందుకు ఇప్పటికే ప్రత్యేక బుక్‌లెట్‌ను టీటీడీ విడుదల చేసింది. ముఖ్యమంత్రి పట్టువస్త్రాల సమర్పణతో సహా గరుడ సేవ వంటి కీలక ఘట్టాల నిర్వహణకు దేవస్థానం సర్వం సిద్ధం చేస్తోంది.నా

# కేరళంలోని త్రిప్రయార్ శ్రీరామస్వామిని దర్శించుకున్న పవన్ కల్యాణ్



**త్రిప్రయార్ ఆలయంలో దీపారాధన సేవలో పాల్గొన్న పవన్**
**మీనుట్టు, వేది వజిపాడు కార్యక్రమాల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం**
**సంధ్యాకాల అర్చనలను నిర్వహించిన పవన్**

**అమరావతి, సామాన్యుడి అస్త్రం**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కేరళంలోని అత్యంత పురాతన, సుప్రసిద్ధ శ్రీరామ క్షేత్రమైన త్రిప్రయార్ శ్రీ రామస్వామి వారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం ఆయుర్వేద చికిత్స నిమిత్తం కేరళంలో ఉన్న ఆయన... ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఎంతో విశిష్టమైనదిగా భావించే 'దీపారాధన' సేవలో పవన్ పాల్గొన్నారు. ఒక్కరోజు దీపారాధన సేవకు విరాళం అందించారు. ఆలయ ప్రధాన ద్వారం ఎదురుగా ఉన్న శ్రీకృష్ణ మందిరంలోని ప్రధాన దీపాలను వెలిగించారు. ఆలయ సాంప్రదాయాలను పాటిస్తూ శ్రీరామస్వామి వారి సన్నిధిలో నిర్వహించే ప్రత్యేక ఆధ్యాత్మిక ఆచారాలైన 'మీనుట్టు' (చేపలకు ఆహారం అందించే సేవ), అలాగే 'వేది వజిపాడు' (బాణాసంచా కాల్చే సేవ) కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. శంఖుచక్రాలు, ధనుస్సు, రత్న హారాలతో ప్రకాశిస్తున్న శ్రీరామచంద్రుని దివ్య మంగళ రూపాన్ని దర్శించుకుని సంధ్యాకాల అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామస్వామివారితో పాటు ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీకృష్ణుడికి, అయ్యప్పస్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారుఅనంతరం మాలవిరాట్టుకి కుడివైపున ఉన్న శ్రీ దక్షిణామూర్తికి, నైరుతి మూలన ఉన్న వినాయకుడికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు, వేదాశీర్వచనాలు స్వీకరించారు. అంతకు ముందు పవన్ కు ఆలయ బోర్డు చైర్మన్, కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మరోవైపు, ఆలయం సమీపంలోనే పవన్ ఆయుర్వేద చికిత్స చేయించుకుంటున్నారు.

# ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సుల గడువు పొడిగింపు



**మద్యం షాపుల లైసెన్సులు మరో ఏడాదికి పొడిగింపు**
**రెన్యువల్ కాని దుకాణాలకు లాటరీ ద్వారా కేటాయింపు**
**అక్రమ మద్యంపై సమాచారమిస్తే రూ. లక్ష రివార్డు**
**అన్ని షాపుల్లో సీసీ కెమెరాలు, ఏఐ పర్యవేక్షణ తప్పనిసరి**

**అమరావతి, సామాన్యుడి అస్త్రం**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని మద్యం దుకాణాల లైసెన్సులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. 2026-27 ఎక్సైజ్ విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 3,736 మద్యం దుకాణాల లైసెన్సుల గడువును మరో ఏడాది పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పొడిగింపు నిర్ణయం అక్టోబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుత లైసెన్సుదారులు తమ అనుమతులను పునరుద్ధరించుకునేందుకు (రెన్యువల్) ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఎవరైనా లైసెన్సులను పునరుద్ధరించుకోని పక్షంలో, ఆయా దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా కొత్తవారికి కేటాయిస్తారు. ఈ లాటరీ ప్రక్రియలో పాల్గొనాలనుకునే వారు దరఖాస్తు రుసుము కింద తిరిగి చెల్లించబడని (నాన్-రిఫండబుల్) రూ. 3 లక్షలను చెల్లించాల్సి ఉంటుంది. కొత్త పాలసీలో భాగంగా ప్రభుత్వం నిఘా వ్యవస్థను మరింత కట్టుదిట్టం చేసింది. ప్రతి మద్యం దుకాణంలోనూ తప్పనిసరిగా నాలుగు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. నిబంధనల ఉల్లంఘనలను నిశితంగా పరిశీలించేందుకు 24 గంటల పాటు పనిచేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత పర్యవేక్షణ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేయనుంది. మరోవైపు, అక్రమ మద్యం తయారీ, విక్రయాలకు సంబంధించిన సమాచారం అందించిన వారికి ప్రభుత్వం రూ. లక్ష వరకు రివార్డును ప్రకటించింది. ఈ నూతన విధానం ద్వారా మద్యం అమ్మకాలపై పూర్తిస్థాయి నియంత్రణ సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.

# అల్లూరి జిల్లాలో కొట్టుకుపోయిన వంతెన..

**అమరావతి, సామాన్యుడి అస్త్రం**

ఏపీలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. వర్షాల తీవ్రతకు జీకే వీధి మండలం దారకొండ పంచాయతీ పరిధిలోని చిన్న గంగవరం వద్ద తాత్కాలికంగా నిర్మించిన వంతెన నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయింది.

# మినీ స్ట్రోక్.. ఈ లక్షణాలను అస్సలు నిర్లక్ష్యం చేయొద్దు

మాట్లాడటంలో ఇబ్బంది, చేతులు లేదా కాళ్లలో అకస్మాత్తుగా బలహీనత, కొద్దిసేపు చూపు మసకబారడం వంటి లక్షణాలు కనిపించి... కొన్ని నిమిషాల్లో తగ్గిపోతే వాటిని చిన్న సమస్యగా తీసుకోవద్దు. ఇవి మినీ స్ట్రోక్ లేదా ట్రాన్సియెంట్ ఇస్కీమిక్ అటాక్ (టీఐఏ) సంకేతాలు కావచ్చు. ఇది భవిష్యత్తులో వచ్చే తీవ్రమైన స్ట్రోక్‌కు ముందస్తు హెచ్చరికగా భావిస్తారు.

మినీ స్ట్రోక్ అంటే ఏమిటి?మెదడులోని ఒక భాగానికి కొద్దిసేపు రక్తప్రసరణ తగ్గిపోవడం లేదా ఆగిపోవడం వల్ల మినీ స్ట్రోక్ వస్తుంది. లక్షణాలు కొన్ని నిమిషాలు లేదా గంటలోపే తగ్గిపోయినా, ప్రమాదం పూర్తిగా తొలగిపోయిందని భావించకూడదు. సరైన చికిత్స తీసుకోకపోతే భవిష్యత్తులో పెద్ద స్ట్రోక్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది.



**మినీ స్ట్రోక్ లక్షణాలు**

ముఖం ఒకవైపు వాలిపోవడం
ఒక చేయి లేదా కాలు బలహీనంగా అనిపించడం లేదా స్పర్శ తగ్గిపోవడం
మాట్లాడటంలో లేదా ఇతరులు చెప్పేది అర్థం చేసుకోవడంలో ఇబ్బంది
ఒకటి లేదా రెండు కళ్లలో చూపు మసకబారడం లేదా తగ్గిపోవడం
అకస్మాత్తుగా తలతిరగడం, సమతుల్యత కోల్పోవడం
కారణం లేకుండా తీవ్రమైన తలనొప్పి
ఈ లక్షణాలు కొద్దిసేపటికే తగ్గిపోయినా వెంటనే ఆస్పత్రికి వెళ్లాలి.

ఎవరికి ప్రమాదం ఎక్కువ?
అధిక రక్తపోటు ఉన్నవారు
మధుమేహం ఉన్నవారు
అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు
ధూమపానం చేసేవారు
ఊబకాయంతో బాధపడేవారు
గుండె జబ్బులు ఉన్నవారు
55 సంవత్సరాలు పైబడినవారు

**కుటుంబంలో స్ట్రోక్ చరిత్ర ఉన్నవారు**

స్ట్రోక్ చికిత్సలో ప్రతి నిమిషం విలువైనది. లక్షణాలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి చేరుకుంటే మెదడుకు కలిగే నష్టాన్ని తగ్గించే చికిత్స అందించే అవకాశం ఉంటుంది.

**మినీ స్ట్రోక్‌ను ఎలా నివారించాలి?**

**రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలి.**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి.
రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలి.
ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలి.
వైద్యుడు సూచించిన మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలి.
మినీ స్ట్రోక్ వచ్చిన అనుమానం ఉంటే ఆలస్యం చేయకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.

# అధిక బరువు.. అనర్థాలకు నెలవు




అధిక బరువు అనేక అనర్థాలకు దారితీస్తుంది. దాదాపు 19 రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ విషయాన్ని తాజా అధ్యయనం ఒకటి బయటపెట్టింది. 'నేచర్ మెటబాలిజం' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం.. ఊబకాయ బాధితులను గట్టిగా హెచ్చరిస్తున్నది. ఇందులో భాగంగా, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని 15 లక్షలకు పైగా క్యాన్సర్ కేసులను పరిశీలించారు. లుకేమియా, బ్లాడర్ క్యాన్సర్, గ్లియోమా వంటి కొత్త రకాల క్యాన్సర్లతో స్థూలకాయానికి ఉన్న లింకులను గుర్తించారు. అలాగే, ఈ క్యాన్సర్ల ప్రభావం లింగభేదం, వారు నివసించే ప్రాంతాన్ని బట్టి మారుతుందని కూడా కనుగొన్నారు. కాబట్టి, శరీరంలో అదనపు కొవ్వు.. కేవలం అందానికి సంబంధించింది మాత్రమే కాదనీ, అంతకు మించిన తీవ్రమైన ఆరోగ్య సమస్యకు దారితీస్తుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.అదనపు కొవ్వు శరీరంలో ఒక క్రియాశీల అవయవంలా పనిచేస్తుంది. ఇన్‌ఫ్లమేటరీని కలిగించే రసాయనాలను విడుదల చేస్తుంది. హార్మోన్ల స్థాయులను మారుస్తుంది. ఇన్సులిన్ జీవక్రియను ప్రభావితం చేస్తుంది. ఈ మార్పులన్నీ కాలక్రమేణా శరీరంలో క్యాన్సర్ పెరగడానికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత వచ్చే హార్మోన్ల మార్పులు ఇందులో కీలక పాత్ర పోషిస్తాయట. మెనోపాజ్ తర్వాత, శరీరంలోని కొవ్వు కణజాలమే ఈస్ట్రోజెన్ హార్మోన్ ఉత్పత్తికి ప్రధాన వనరుగా మారుతుంది.ఇది రొమ్ము, అండాశయ క్యాన్సర్ల వంటి హార్మోన్-సెన్సిటివ్ క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని వారు వెల్లడించారు. అందుకే, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి మంచి జీవనశైలిని అలవర్చుకోవాలని సిఫార్సు చేస్తున్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతోపాటు లీన్ ప్రొటీన్లు ఎక్కువగా ఉండే సమతుల ఆహారం తీసుకోవాలని అంటున్నారు. రెగ్యులర్ వ్యాయామం, అల్ట్రా-ప్రాసెస్డ్ ఫుడ్స్, చక్కెర పానీయాలను పరిమితం చేయడం, పొగాకు అలవాట్లకు దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని సలహా ఇస్తున్నారు. ఇలా, జీవనశైలిలో చేసుకునే చిన్నపాటి మార్పులు కూడా దీర్ఘకాలంలో ఎంతో మేలు చేస్తాయని చెబుతున్నారు. మంచి జీవనశైలితో జీవక్రియల ఆరోగ్యం మెరుగవుతుంది. దీర్ఘకాలంలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కాబట్టి, స్థూలకాయం తీవ్రంగా మారే వరకు వేచి చూడకూడదని సూచిస్తున్నారు.

# గుండె జబ్బుల ప్రమాదం ఏ మేర ఉందో తెలిపే కొలత.. ఇంట్లోనే ఇలా చెక్ చేయండి..

గుండె జబ్బులు ఒక్కసారిగా వచ్చే సమస్యలు కావు. జన్యుపరమైన కారణాలు, జీవనశైలి, ఆహారపు అలవాట్లు, శరీరంలో కొవ్వు పేరుకుపోవడం వంటి అంశాల ప్రభావంతో అవి నెమ్మదిగా అభివృద్ధి చెందుతాయి. చాలా సందర్భాల్లో లక్షణాలు కనిపించేలోపే ప్రమాదం పెరిగిపోతుంది. అయితే ఇంట్లోనే సులభంగా చేసే ఒక కొలత ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని అంచనా వేసే అవకాశం ఉంటుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ పరీక్షకు ప్రత్యేక పరికరాలు అవసరం లేదు. ఒక సాధారణ కొలత టేప్ ఉంటే సరిపోతుంది. ఇందులో నడుము చుట్టుకొలత ను ఎత్తుతో పోల్చి చూడాలి. సాధారణంగా నడుము చుట్టుకొలత, వ్యక్తి ఎత్తులో సగం కంటే తక్కువగా ఉండాలి. ఒకవేళ అది ఎత్తులో సగానికి మించి ఉంటే గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

**ఎలా కొలవాలి..**



ఈ కొలతకు ముఖ్యమైన కారణం నడుము భాగంలో పేరుకుపోయే అంతర్గత కొవ్వు (విస్సరల్ ఫ్యాట్). ఇది చర్మం కింద ఉండే సాధారణ కొవ్వుతో పోలిస్తే శరీరంలో ఎక్కువ హానికర ప్రభావం చూపుతుంది. ఈ కొవ్వు శరీరంలో వాపులను పెంచే రసాయనాలను విడుదల చేస్తూ గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. పొట్ట భాగంలో అధిక కొవ్వు ఉన్నవారిలో గుండె జబ్బుల ముప్పు ఎక్కువగా ఉంటుందని అనేక పరిశోధనలు వెల్లడించాయి. ఈ పరీక్షను చేయడానికి ముందుగా పొట్టను లోపలికి లాగకుండా సహజంగా శ్వాస విడిచిన తర్వాత బొడ్డు ఉన్న స్థాయిలో నడుము చుట్టుకొలతను కొలవాలి. అనంతరం ఎత్తును కొలిచి, నడుము కొలతను ఎత్తుతో భాగించాలి. ఈ నిష్పత్తి 0.5 కంటే ఎక్కువగా వస్తే గుండె ఆరోగ్యంపై మరింత జాగ్రత్త తీసుకోవాల్సిన అవసరం ఉందని భావించాలి. అలాంటి పరిస్థితిలో వైద్యులను సంప్రదించి అవసరమైన పరీక్షలు చేయించుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆరోగ్యకరమైన జీవనశైలి ముఖ్యం..**

అయితే ఈ ఒక్క పరీక్షతోనే గుండె జబ్బు ఉందని నిర్ధారించలేమని, ఇది కేవలం ప్రారంభ స్థాయి ప్రమాద సూచిక మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ గుండె ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి ఇది సులభమైన మొదటి అడుగుగా ఉపయోగపడుతుంది. ప్రమాదాన్ని ముందుగానే గుర్తిస్తే జీవనశైలిలో మార్పులు చేసుకోవడం, సరైన చికిత్స ప్రారంభించడం ద్వారా భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యలను గణనీయంగా తగ్గించుకోవచ్చని వారు సూచిస్తున్నారు.


# రోజూ తగినంత నిద్ర పోతున్నప్పటికీ అలసటగా అనిపిస్తుందా..

తగినంత నిద్రపోయినా ఉదయం లేవగానే అలసటగా అనిపించడం, రోజంతా నీరసంగా ఉండటం చాలామంది బిజీ జీవనశైలికి సంబంధించిన సాధారణ సమస్యగా భావిస్తుంటారు. అయితే ఇలాంటి అలసట తరచూ కొనసాగితే అది శరీరంలో హార్మోన్ల అసమతుల్యతకు సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా థైరాయిడ్ పనితీరు మందగించడం లేదా కార్టిసోల్ హార్మోన్ స్థాయిల్లో మార్పులు శరీర శక్తిని నెమ్మదిగా తగ్గిస్తాయని చెబుతున్నారు. సాధారణంగా హార్మోన్లు శరీరంలోని జీవక్రియలు, నిద్ర, ఆకలి, భావోద్వేగాలు, శక్తి ఉత్పత్తి వంటి కీలక ప్రక్రియలను నియంత్రిస్తాయి. ఇవి సమతుల్యంలో ఉన్నప్పుడే శరీరం సక్రమంగా పనిచేస్తుంది. కానీ హార్మోన్లలో మార్పులు చోటుచేసుకుంటే తగినంత విశ్రాంతి తీసుకున్నా అలసట తగ్గకుండా రోజంతా నీరసంగా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది.

**థైరాయిడ్ సమస్యలు ఉంటే..**

నిరంతర అలసటకు అత్యంత సాధారణ కారణాల్లో ఒకటి హైపోథైరాయిడిజం లేదా థైరాయిడ్ గ్రంథి తక్కువగా పనిచేయడం. థైరాయిడ్ శరీర జీవక్రియలను నియంత్రించే ప్రధాన గ్రంథి. దీని హార్మోన్లు తగ్గిపోతే జీవక్రియ మందగించి అసాధారణ అలసట, మందకొడితనం, ఏకాగ్రత లోపం, బరువు పెరగడం, చలిని ఎక్కువగా అనుభవించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

# యోగా చేస్తే జ్ఞాపకశక్తి పెరుగుతుందా?

క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీరంతో పాటు మనసు కూడా ఆరోగ్యంగా ఉంటుంది. ఒత్తిడి తగ్గి, కణాల పనితీరు మెరుగుపడటంతో వృద్ధాప్య ప్రభావం నెమ్మదిస్తుంది. దీంతో ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవించే అవకాశం పెరుగుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.క్రమం తప్పకుండా యోగా, వ్యాయామం చేయడం వల్ల శరీరంలోని యాంటీఆక్సిడెంట్ వ్యవస్థ బలపడుతుంది. దీంతో కణాలకు నష్టం కలిగించే ఆక్సిడేటివ్ ఒత్తిడి తగ్గుతుంది. అలాగే శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌ను పెంచే కొన్ని రసాయనాల స్థాయిలు తగ్గుతాయి. ఒత్తిడికి కారణమయ్యే కార్టిసాల్ హార్మోన్ కూడా తగ్గుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.

**మెదడు, జ్ఞాపకశక్తికి మేలు**

ఎక్కువకాలం యోగా చేసే వారి మెదడులో జ్ఞాపకశక్తి, ఆలోచన, నిర్ణయాలు తీసుకునే భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. ప్రాణాయామం వంటి శ్వాస వ్యాయామాలు ఒత్తిడిని తగ్గించి మనసుకు ప్రశాంతతను కలిగిస్తాయి. అలాగే మెదడు కణాల పెరుగుదలకు ఉపయోగపడే దీణచీఖీ అనే ప్రొటీన్ స్థాయిలు కూడా పెరుగుతాయి.

**బలం, సమతుల్యత**

యోగా వల్ల కండరాలు బలపడతాయి. వెన్నెముక, తుంటి భాగాల చలనం మెరుగుపడుతుంది. సమతుల్యత పెరగడం వల్ల వృద్ధుల్లో పడిపోవడం వంటి ప్రమాదాలు తగ్గుతాయి. ఎముకల బలం కూడా మెరుగుపడి ఆస్టియోపొరోసిస్ ప్రమాదం తగ్గే అవకాశం ఉంటుంది.

**గుండె ఆరోగ్యం, మధుమేహ నియంత్రణ**


యోగా చేయడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. రక్తప్రసరణ మెరుగుపడుతుంది. దీంతో గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం తగ్గుతుంది. అలాగే ఇన్సులిన్ పనితీరు మెరుగై టైప్-2 మధుమేహం ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉండేందుకు సహాయపడుతుంది.

**వృద్ధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

యోగా అందరికీ మంచిదే అయినప్పటికీ, వృద్ధులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. గుండె సమస్యలు, ఆర్థరైటిస్ లేదా కీళ్ల మార్పిడి చేసినవారు కొన్ని ఆసనాలను చేయకూడదు. తలను కిందికి వంచే ఆసనాలు లేదా ఎక్కువసేపు మోకాళ్లపై కూర్చునే భంగిమలను నివారించడం మంచిది. కుర్చీలో కూర్చుని లేదా అవసరమైన సహాయక పరికరాలతో యోగా చేయవచ్చు. వృద్ధులు యోగా ప్రారంభించే ముందు తప్పనిసరిగా వైద్యులని సంప్రదించడం మంచిది.

# గంటల తరబడి కూర్చొని పని చేస్తున్నారా- 'సైలెంట్ కిల్లర్' ..!!

కాలం మారింది. డిజిటల్ యుగం నడుస్తోంది. వర్క్ ఫ్రం హోం.. కంప్యూటర్ల ముందే అంతా పని పూర్తి చేయాల్సి వస్తోంది. షిఫ్టుల పేరుతో గంటల తరబడి కూర్చొని చేసే పని ఎక్కువగా ఉంది. ఆఫీసు పనులైనా, ఆన్‌లైన్ చదువులైనా గంటల తరబడి కంప్యూటర్లు, ల్యాప్ టాప్‌ల ముందు కూర్చోవడం కామన్ గా మారిపోయింది. ఇది 'సైలెంట్ కిల్లర్' గా నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉద్యోగమే అయినా.. కంటిన్యూగా కూర్చోవటం సరి కాదని చెబుతున్నారు. దీని కారణంగా వచ్చే సమస్యల పైన హెచ్చరిస్తున్నారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తున్నారు.కదలకుండా ఒకే చోట ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల శరీరానికి హాని కలుగుతుంది. కండరాలు బలహీనపడ తాయి, వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో నడుము నొప్పి, రక్త ప్రసరణ సరిగా జరగక చేతులు, కాళ్లలో వాపు కూడా రావచ్చు. ఇదే కాకుండా మరి కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం వెంటనే అప్రమత్తం కావాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వెన్నెముకపై ఒత్తిడి పెరిగి తీవ్రమైన వెన్ను, నడుము నొప్పికి కారణంగా మారుతోంది. కాళ్లు, చేతుల్లో రక్త ప్రవాహం మందగించి తిమ్మిర్లు లేదా వాపులు కనిపిస్తాయి. కేలరీలు సరిగ్గా బర్న్ అవ్వవు, దీనివల్ల ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల ముప్పు పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎక్కువ సేపు కూర్చోవడం కారణంగా కండరాలు పటుత్వాన్ని కోల్పోతాయి. అదే విధంగా స్క్రీన్ల వైపు నిరంతరం చూడటం వల్ల చూపు మందగించడం, మానసిక ఒత్తిడికి, చిరాకుకు కూడా కారణమవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.నిపుణుల సూచనలు అదే విధంగా బరువు పెరగడం, గుండె సమస్యలు, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని సూచిస్తున్నారు. అంతే కాదు.. ఇలా కంటిన్యూగా కూర్చొనే వారిలో జీవక్రియ మందగించడం వల్ల కేలరీలు సరిగ్గా ఖర్చు కావు. ఎప్పుడూ స్క్రీన్‌ను చూస్తూ ఉండడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరిగి చూపు సమస్యలు రావచ్చు. ఇది మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం చూపి అలసట, చంచలత్వం, పనిపై దృష్టి తగ్గడం వంటి సమస్యలు వస్తాయని చెబుతున్నారు. అయితే, ఇలా కూర్చొని పని చేసే వారిలో కొన్ని లక్షణాలు కనిపిస్తే మాత్రం నిర్లక్ష్యం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందులో ప్రధానంగా వెన్ను నొప్పి, కళ్లు మండటం, అలసట, చేతులు, కాళ్లలో వాపు లేదా నొప్పి, శక్తి లేకపోవడం, నిద్ర సరిగా రాకపోవడం, బరువు పెరగడం, కండరాల బలహీనత వంటి ఉన్నాయి. కూర్చొని పని చేసే వారు కనీసం ప్రతి గంటకు ఒకసారి లేచి విరామం తీసుకోవాలి. కొద్దిసేపు నడక..స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయటం ద్వారా కొంత రిలీఫ్ ఉంటుంది. సమతుల్య ఆహారం తీసుకుని, ఎక్కువగా నీరు తాగాలి. చిన్నపాటి కదలికల ద్వారా సమస్యలు రాకుండా చూసుకోవచ్చని సూచిస్తున్నారు.




## దర్శకుడిగా మారిన రామ్.. హీరోయిన్‌గా పాప్యులర్ నటి!

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘ఒ=ఖ్రాూ23’. ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనే ఉత్కంఠకు చిత్రబృందం తెరదించింది. ప్రముఖ నటి సంయుక్తను కథానాయికగా ఎంపిక చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. శుక్రవారం సంయుక్త పుట్టినరోజు సందర్భంగా ఈ ప్రకటన వెలువడటం విశేషం.సంయుక్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాజెక్ట్‌లోకి ఆమెను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. రామ్, సంయుక్త జంటగా నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ నూతన కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని ఒక వినూత్నమైన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిస్తున్నారు.నియో-నోయర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ చిత్రానికి సామ్ సి.ఎస్ సంగీతం అందిస్తున్నారు. రామ్ సోదరుడు కృష్ణ పోతినేని భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తున్నారు.




## మహిళలు మాత్రమే తాళి వేసుకోవాలా




ఒకప్పుడు దక్షిణాది చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న నటి నమిత... పెళ్లి చేసుకున్న తర్వాత సినిమాలకు దూరంగా ఉంటున్నారు. తాజాగా వివాహ వ్యవస్థ, మహిళలపై అమలవుతున్న సంప్రదాయ నిబంధనలపై చేసిన వ్యాఖ్యలతో మరోసారి చర్చల్లో నిలిచారు. వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల జీవితాలను, భావోద్వేగాలను కలిపే సమానమైన బంధమని... అలాంటప్పుడు పెళ్లికి సంబంధించిన నియమాలు, బాధ్యతలు కేవలం మహిళలకే ఎందుకు పరిమితం కావాలని ఆమె ప్రశ్నించడం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

## నా సినిమాలను నేను చూడలేను: ప్రీతి జింటా



ప్రముఖ బాలీవుడ్ నటి ప్రీతి జింటా కొంత కాలంగా సినిమాలకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. కొంత విరామం తర్వాత ఆమె ‘వైబ్’ అనే యాక్షన్ కామెడీ మూవీతో పాటు ‘బట్వారా 1947’ చిత్రం గ్రాండ్ రీఎంట్రీ ఇస్తోంది. ‘వైబ్’లో ఆమె ‘మేడమ్ హెచ్’ అనే పవర్‌ఫుల్ సూపర్ స్పై పాత్రలో కనిపించనున్నారు. వంశిక ధీర్, కునాల్ ఖేము, స్పర్ష్ శ్రీవాస్తవ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.తాజాగా జరిగిన ప్రమోషన్లలో నటి వంశిక ధీర్ మాట్లాడుతూ... పెద్ద తెరపై తనను తాను చూసుకున్నప్పుడు ‘ఇంపాస్టర్ సిండ్రోమ్’ అనిపించిందని చెప్పగా, ప్రీతి జింటా ఆసక్తికరంగా స్పందించింది.

## ‘ఎపిక్’కి మిక్స్‌డ్ టాక్.. అయినా కలెక్షన్లు కుమ్మేసింది..



ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా నటించిన చిత్ర ‘ఎపిక్’. తాజాగా విడుదలైన మిక్స్ టాక్‌ని తెచ్చుకున్న కలెక్షన్లు మాత్రం బాగానే వసూలు చేసిందని తెలుస్తోంది. తొలి రోజు మన దేశంలో రూ.2.10 కోట్లు వసూళ్లు రాగా, ఓవర్‌సీస్‌తో కలిపి ప్రపంచవ్యాప్తంగా రూ.3.45 కోట్ల గ్రాస్ వసూలు చేసినట్లు తెలుస్తోంది. మరి వీకెండ్ అయ్యేసరికిఎలాంటి పలితం వస్తుందో ఎ్నదురు చూడాలి. పై చదువుల కోసం యుకె వెళ్లిన ఓ తెలంగాణ పల్లెటూరి కుర్రాడు.. ఓ మోడ్రన్ తెలుగు అమ్మాయితో ప్రేమలో పడితే వాళ్లు ఎంతవరకు హద్దుతు దాటేశారు. ఈ క్రమంలో ఏమేం తెలుసుకున్నారు? అదతర అంశాలతో ఈ సినిమా తీశారు. అయితే ఎమోన్స్ గానీ, అటు లవ్ యాంగిల్ గానీ సరిగా వర్కౌట్ కాలేదని టాక్ ఎక్కువగా వినిపిస్తోంది. మరి కొందరు మాత్రం తమకు నచ్చిందని అంటున్నారు. ఆదిత్య హాసన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ నిర్మించారు

## నటి అమీషా పటేల్ నివాసంలో దొంగతనం


బాలీవుడ్ ప్రముఖ నటి అమీషా పటేల్ కుటుంబానికి చెందిన ముంబైలోని చర్చ్‌గేట్ నివాసంలో జరిగిన భారీ చోరీ కలకలం రేపింది. ఆమె నివాసంలో రూ. 5 లక్షల విలువైన వజ్రాలు పొదగబడిన బంగారు గాజు చోరీకి గురైన ఘటనపై అమీషా మేనేజర్ మరియు పోలీసులు వివరాలు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి ఆమె ఇంట్లో గత 18 నెలలుగా గృహకార్మికురాలిగా పనిచేస్తున్న 40 ఏళ్ల సీమా ఘూటేను పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఏడాది జనవరి నెలలో అమీషా పటేల్ తల్లి ఆశా పటేల్ తమ ఇంట్లో విలువైన ఆభరణాలు మిస్ అయినట్లు గుర్తించారు. ఈ చోరీకి ఇంట్లో పనిచేసే సీమా ఘూటేపైనే అనుమానం ఉండటంతో, ఆమెను పలుమార్లు నగలు వెనక్కిఇవ్వాలని కోరారు. అయితే ఆమె నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో చివరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 306 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.క్రైమ్ డిటెక్షన్ బృందం గాలింపు చర్యలు చేపట్టి నిందితురాలు సీమా ఘూటేను విరార్ ప్రాంతంలో అదుపులోకి తీసుకుంది. అనంతరం ఆమెను ముంబై కోర్టులో హాజరుపరచగా, కోర్టు ఆమెను సెప్టెంబర్ 15 వరకు పోలీసు కస్టడీకి అనుమతించింది. ప్రస్తుతం పోలీసులు దొంగిలించిన ఆభరణాలను రికవరీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. అలాగే ఈ చోరీ వెనుక ఆమెకు ఎవరైనా సహచరులు ఉన్నారా లేదా అనే కోణంలోనూ, ఆమె



పూర్వాపరాలపై విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై అమీషా పటేల్ కానీ, ఆమె కుటుంబ సభ్యులు కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు. కాగా, అమీషా పటేల్ చివరిసారిగా సన్నీ డియోల్ సరసన నటించిన ‘గదర్ 2’ (2023) చిత్రంలో కనిపించారు. బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ. 600 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ సినిమా ఆమెకు మంచి రీఎంట్రీని అందించింది.

## ‘మహేంద్రగిరి వారాహి’ - మూవీ రివ్యూ!

ఈ మధ్య కాలంలో దైవశక్తిని తోడుగా చేసుకుని తెరపైకి వస్తున్న కథలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ తరహా సినిమాలకు ఆడియన్స్ ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు కూడా. అలా వారాహీదేవి చుట్టూ తిరిగే ఒక కథగా వచ్చిన సినిమానే ‘మహేంద్రగిరి వారాహి’. సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లపూడి తెరకెక్కించిన సినిమా ఇది. సిద్ధూ జొన్నలగడ్డ .. ఐశ్వర్య రాజేశ్ కనిపించిన ఈ సినిమా, ఈ నెల 11వ తేదీన విడుదలైంది. అది ‘మహేంద్రగిరి’ అనే ఒక విలేజ్. మహేంద్ర భూపతికి సంబంధించిన రాజవంశీకులు జమీందారులుగా ఆ గ్రామంలో నివసిస్తూ ఉంటారు. ఆ వంశానికి వారాహీదేవి శాపం ఉంటుంది. 33 ఏళ్లు నిండగానే ఆ వంశానికి సంబంధించిన వారసులు చనిపోతారనేదే ఆ శాపం. ఆ రోజున రాజేంద్రవర్మ ( సిద్ధూ జొన్నలగడ్డ) 33వ జన్మదినం. దాంతో రాజేంద్ర వర్మ భార్య సుజాత .. ఆయన నాయనమ్మ శకుంతల ( మంజుభార్గవి) ఆందోళన చెందుతుంటారు. అంతలో సుజాతకి నొప్పులు మొదలు కావడంతో, ఆమెను పట్నం తీసుకెళ్లడానికి బయల్దేరిన రాజేంద్రవర్మ చనిపోతాడు. అందుకు వారాహీదేవి కారణమని చెప్పుకుంటారు.రాజేంద్రవర్మ చనిపోవడం .. నిండు గర్భవతి అయిన సుజాత కనిపించకుండా పోవడం శకుంతలను కుంగదీస్తాయి. ఆ సమయంలో కూతురు పురుడు పోసుకోవడం ఆమెకి కాస్త ఊరటను కలిగిస్తుంది. శకుంతల ఆ బిడ్డకు నరేంద్రవర్మ అని నామకరణం చేసి పెంచుతుంది. ‘ప్రీతి’ అనే



అమ్మాయిని నరేంద్రవర్మ ప్రేమించి పెళ్లి చేసుకుంటాడు. దాంతో తమ వంశానికి వారాహీదేవి ఇచ్చిన శాపం గురించి ప్రీతితో శకుంతల చెబుతుంది. తన తాతయ్య విశ్వనాథ శాస్త్రి ( సురేశ్) తమను ఈ గండం నుంచి బయటపడేయగలడని ప్రీతి ధైర్యం చెబుతుంది. ప్రీతి తాతయ్య విశ్వనాథ శాస్త్రి, తన మనవరాలి మాంగళ్యాన్ని కాపాడటం కోసం రంగంలోకి దిగుతాడు. వారాహిదేవి శాపం నుంచి ఆ కుటుంబాన్ని బయటపడేయడానికి తనవంతు ప్రయత్నాలు ప్రారంభిస్తాడు. అలాంటి పరిస్థితులలోనే తన కుటుంబంతో కలిసి ఆ ఊరుకి వస్తాడు సిద్ధార్థ్ (సుమంత్). అతను ఓ యూట్యూబర్. దేవుడు లేడు - దెయ్యం లేదు అనేది ఆయన బలంగా నమ్ముతుంటాడు. ఆ విషయాన్ని నిరూపించడానికి ప్రయత్నిస్తూ ఉంటాడు.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.